జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## నల్లగొండ
## సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
మంగళవారం 1 జూలై 2025 పేజీలు : 10



## పానుగల్ ఛాయా సోమేశ్వర స్వామి దేవాలయ ప్రాముఖ్యతను భద్రపరిచేలా చర్యలు తీసుకోవాలి

ఎంతో చరిత్ర కలిగిన పానుగల్ ఛాయా సోమేశ్వర స్వామి దేవాలయ ప్రాముఖ్యతను భద్రపరిచేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర దేవాదాయ, చేనేత, జౌళి శాఖల ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రామయ్యర్ అన్నారు.



# తెలంగాణలోని అన్ని దేవాలయాలకు పునర్వైభవం తీసుకొస్తాం

ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజ రామయ్యర్

జడల రామలింగేశ్వర స్వామికి దేవస్థాన అభివృద్ధికి మాస్టర్ ప్లాన్ రూపొందిస్తాం

ప్రిన్సిపల్ సెక్రటరీ,ఎమ్మెల్యేకు పూర్ణకుంభంతో స్వాగతం పలికిన అర్చకులు

దేవాలయ అభివృద్ధికి తీసుకోవాల్సి చర్యలపై సమీక్ష

అభివృద్ధి కార్యక్రమాలపై పలు సూచనలు చేసిన ఎమ్మెల్యే వేముల

చెరువుగట్టు పునర్వైభవం తీసుకొచ్చేందుకు శాస్త్రీయ పద్ధతిలో ముందుకు వెళ్తాం:కలెక్టర్ ఇలా త్రిపాటి





## అక్షరాలు దిద్దాల్సిన చేతులతో... మొద్దులు మోయిస్తున్నారు...!

### క్లీన్ అండ్ గ్రీన్ పేరిట విద్యార్థులతో పనులు చేయిస్తున్న 'ఆదర్శ' ప్రిన్సిపాల్

విద్యార్థుల భవిష్యత్తు పాఠశాలలో వృద్ధి చెందుతుందని కొండంత ఆశతో పంపిన తల్లిదండ్రుల నమ్మకాన్ని వమ్ము చేస్తూ.... అక్షరాలు రాయాల్సిన చిన్నారి చేతులతో మొద్దులు మోహిస్తూ.. కూలీలుగా మారుస్తున్నఉపాధ్యాయుల తీరు మిర్యాలగూడ మండలం తుంగపాడు ఆదర్శ పాఠశాలలో సోమవారం వెలుగు చూసింది. 6, 9,10వ తరగతి విద్యార్థులతో హరితహారంలో నాటిన చెట్లు అడ్డొస్తున్నాయనే నెపంతో ఏపుగా పెరిగి, నీడనిస్తున్న పెద్ద చెట్లు కొమ్మలతో సహా విద్యార్థులతో నరికించి వాటిని వారితో బలవంతంగా మోపించారనిసమాచారం.

## ప్రజావాణి ఫిర్యాదుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి



ప్రజావాణి ఫిర్యాదుల పరిష్కారం పై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ అన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం అయన జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సోమవారం మొత్తం 122 ఫిర్యాదులు రాగా, జిల్లా అధికారులకు 67 ,రెవెన్యూ శాఖకు 55 ఫిర్యాదులు వచ్చాయి. వీటిలో ఎప్పటిలాగే ఎక్కువ ఫిర్యాదులు వ్యక్తిగత విషయాలకు సంబంధించి, భూములకు సంబంధించి ,ఉద్యోగ, ఉపాధి అవకాశాలకు సంబంధించి ఉన్నాయి.

# ప్రజావాణి ఫిర్యాదుల పరిష్కారం పై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలి





రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్

**నల్గొండ జూన్ 30(ప్రజాజ్యోతి ప్రతినిధి):** ప్రజావాణి ఫిర్యాదుల పరిష్కారం పై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ అన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆయన జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సోమవారం మొత్తం 122 ఫిర్యాదులు రాగా, జిల్లా అధికారులకు 67 ,రెవెన్యూ శాఖకు 55 ఫిర్యాదులు వచ్చాయి. వీటిలో ఎప్పటిలాగే ఎక్కువ ఫిర్యాదులు వ్యక్తిగత విషయాలకు సంబంధించి, భూములకు సంబంధించి ,ఉద్యోగ, ఉపాధి అవకాశాలకు సంబంధించి ఉన్నాయి. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ జిల్లా అధికారులతో మాట్లాడుతూ ఫిర్యాదుల పరిష్కారంలో జాప్యం చేయవద్దని ,ప్రజావాణి ఫిర్యాదుల తో పాటు, ముఖ్యమంత్రి ఫిర్యాదులు, తదితర వాటిపై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని పరిష్కరించాలని సూచించారు. ఈకార్యక్రమంలో స్థానిక సంస్థల ఇన్చార్జి అదనపు కలెక్టర్ నారాయణ అమిత్, స్పెషల్ కలెక్టర్ సీతారామారావు, గృహ నిర్మాణ శాఖ పీడి రాజ్ కుమార్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శేఖర్ రెడ్డి, జిల్లా వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు.

# పానుగల్ ఛాయా సోమేశ్వర స్వామి దేవాలయ ప్రాముఖ్యతను భద్రపరిచేలా చర్యలు తీసుకోవాలి

రాష్ట్ర దేవాదాయ, చేనేత, జౌళి శాఖల ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రామయ్యర్

**నల్గొండ జూన్ 30(ప్రజాజ్యోతి ప్రతినిధి):** ఎంతో చరిత్ర కలిగిన పానుగల్ ఛాయా సోమేశ్వర స్వామి దేవాలయ ప్రాముఖ్యతను భద్రపరిచేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర దేవాదాయ, చేనేత, జౌళి శాఖల ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రామయ్యర్ అన్నారు. సోమవారం ఆమె నల్గొండ సమీపంలోని పానుగల్ లో ఉన్న శ్రీ ఛాయా సోమేశ్వర స్వామి దేవాలయాన్ని సందర్శించి ఛాయా సోమేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతేకాక అభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఛాయా సోమేశ్వర స్వామి దేవాలయ ప్రత్యేకత పై ఏమైనా సాహిత్యం ఉంటే ఇవ్వాలని అడిగారు. దేవాలయ చరిత్ర ను తెలుసుకున్న ఆమె దేవాలయ ప్రాముఖ్యతను, అదేవిధంగా శిల్ప విశిష్టత, చరిత్ర అన్నింటిని భద్రపరిచేలా చూడాలని ఆర్కిటెక్చర్ సూర్యనారాయణమూర్తి, అలాగే ధార్మిక పరిషత్ సలహాదారు గోవింద హళ్లితో అన్నారు. ఆలయ అర్చకులు ప్రిన్సిపల్ సెక్రటరీకి పూర్ణకుంభంతో స్వాగతం పలికి విశేష పూజల



అనంతరం వేద ఆశీర్వచనం అందించి, తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం ఆమె దేవాలయంలో ఉన్న కొనేరును సందర్శించారు. ఈకార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, నల్గొండ ఆర్డీవో వై. అశోక్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

# చెంచాడు నీరు నిలువ ఉన్నా దోమలు పుట్టుతాయి

హెల్త్ అసిస్టెంట్ కృష్ణ మూర్తి....

**నడిగూడెం, జూన్ 30 ,ప్రజా జ్యోతి:** త్రిపురవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య అధికారి డాక్టర్ లక్ష్మీప్రసన్న గారి ఆధ్వర్యంలో తెల్లబల్లి గ్రామంలో ప్రత్యేక డ్రైడే నిర్వహించడం జరిగింది. గత సంవత్సరం తెల్లబల్లి గ్రామంలో వచ్చిన డెంగ్యూ కేసుల దృష్ట్యా, ఈ సంవత్సరం కూడా డెంగ్యూ కేసులు పునరావృతం కాకుండా ముందస్తు జాగ్రత్తతో త్రిపురవరం వైద్య సిబ్బంది,ఆశాలు ఇంటింటికి తిరిగి నీరు నిలువ ఉండకుండా చూసుకోవాలని చెప్పారు. ఈ సందర్భంగా హెల్త్ అసిస్టెంట్ కృష్ణమూర్తి మాట్లాడుతూ... ఇంటి పరిసర ప్రాంతాల్లో పెంటకుప్పల్లోనూ, పూల కుండీలలో, వాడి పడేసిన టైర్లలో, కొబ్బరి చిప్పలలో, ప్లాస్టిక్ డబ్బాలలో, పగిలిన కుండలలో, ఎండాకాలం వాడి వదిలిన కూలర్లలో, నీరు నిల్వ ఉంటే దోమలు పుట్టి, కుట్టడం ద్వారా మలేరియా, డెంగ్యూ, చికున్ గున్యా, మెదడువాపు వ్యాధులు వొచ్చే అవకాశం ఉందని కావున ఇంటి పరిసర ప్రాంతాలలో నీరు



నిలువ లేకుండా చూసుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని చెప్పారు. గ్రామ కార్యదర్శి ప్రవల్లిక గ్రామపంచాయతీ సిబ్బందితో నీరు నిలువ ఉన్న పెద్ద పెద్ద గుంటలలో ఆయిల్ బాల్స్ వేయించారు. బ్లీచింగ్ పౌడర్ చల్లించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ కృష్ణ మూర్తి, ఎ. యన్. ఎం లు సుజాత, మంగ, రాధ, జ్యోతి, ఆశాలు శైలజ, మండల ఆశాలు, గ్రామ కార్యదర్శి ప్రవళిక, గ్రామ పంచాయతీ సిబ్బంది నాగరాజు, రాములు, శ్రీకాంత్ పాల్గొన్నారు.

## బస్సులను పునరుద్ధరించాలి,

డిపో మేనేజర్ కు వినతిపత్రం అందజేసిన బిజెపి నాయకులు



**తుంగతుర్తి, జూన్ 30,(ప్రజా జ్యోతి):** నియోజకవర్గకేంద్రం నుండి గతం లో నడిపిన ఆర్టీసీ సేవలు పునరుద్ధరించాలని డిపో మేనేజర్ కు బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లెపాక సాయిబాబా, బిజెపి నాయకులతో కలిసి వినతి పత్రం అందజేశారు. తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రం నుండి ఉదయం ఐదు గంటలకు ఖమ్మం అన్నారం హైదరాబాదు ఐదున్నర గంటలకు ఎనిమిదిన్నర గంటలకు హనుమకొండ గతంలో నడిచినటువంటి బస్సు సర్వీసులను పునరుద్ధరించాలని కోరారు.నియోజకవర్గ కేంద్రమైనప్పటికీ తుంగతుర్తి కి బస్సు సౌకర్యాలు లేక ప్రజలు, ప్రభుత్వ ఉద్యోగులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.ప్రజలు వైద్య సేవల అవసరం నిమిత్తం ఖమ్మం, హనుమకొండ కు నిత్యం ప్రయాణిస్తారని గతంలో నడిపిన సర్వీసులను పునరుద్ధరించి ప్రజల కష్టాలను తీర్చాలని అన్నారు. నూతనంగా ఎలక్ట్రికల్ బస్సులు డిపో కు 79 వచ్చాయని అందులో కొన్నిటిని తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రం నుండి నడపాలని డిపో మేనేజర్ ను కోరారు. వినతి పత్రం అందజేసిన వారిలో మండల పార్టీ అధ్యక్షులు నారాయణదాసు నాగరాజు జిల్లా కౌన్సిల్ మెంబర్ కత్తుల నరేష్ తదితరులు పాల్గొన్నారు

## పౌర హక్కులపై అవగాహన కలిగి ఉండాలి




**అనంతగిరి, జూన్ 30(ప్రజా జ్యోతి):** పౌర హక్కులపై అవగాహన అవసరమని, రాజ్యాంగం ద్వారా కల్పించిన పౌర హక్కులపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని ఎస్ఐ నవీన్ కుమార్ అన్నారు.సోమవారం మండల కేంద్రంలో పౌర హక్కుల దినోత్సవాన్ని నిర్వహించి ప్రజలకు రాజ్యాంగం ద్వారా కల్పించిన పౌర హక్కులపై రెవిన్యూ అధికారులు డిప్యూటీ తహశీల్దార్ శ్రీధర్, ఆర్ ఐ వెంకట నగేష్ తో కలిసి ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతు హక్కులకు ఎలాంటి భంగం కలిగినా చట్టపరమైన చర్యలు చేపట్టి హక్కుల సాధనకు కృషి చేయాలన్నారు.పౌర హక్కులకు భంగం కలిగించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. కుల వివక్ష, అంటరానితనాన్ని నిర్మూలించాలని, అన్ని కులాలు, వర్గాల వారు సోదరభావంతో మెలగాలని సూచించారు. అనంతరం ప్రజల సమస్యలు, అవసరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ అధికారులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలోని అన్ని దేవాలయాలకు పునర్వైభవం తీసుకొస్తాం

ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజ రామయ్యర్

జడల రామలింగేశ్వర స్వామికి దేవస్థాన అభివృద్ధికి మాస్టర్ ప్లాన్ రూపొందిస్తాం

ప్రిన్సిపల్ సెక్రటరీ,ఎమ్మెల్యేకు పూర్ణకుంభంతో స్వాగతం పలికిన అర్చకులు

దేవాలయ అభివృద్ధికి తీసుకోవాల్సి చర్యలపై సమీక్ష

అభివృద్ధి కార్యక్రమాలపై పలు సూచనలు చేసిన ఎమ్మెల్యే వేముల

చెరువుగట్టు పునర్వైభవం తీసుకొచ్చేందుకు శాస్త్రీయ పద్ధతిలో ముందుకు వెళ్లాం:కలెక్టర్ ఇలా త్రిపాఠి



**నార్కట్ పల్లి జూన్ 30 (ప్రజా జ్యోతి)బీ** నార్కెట్ పల్లి మండలంలో ఉన్న చెరువుగట్టు శ్రీ జడల రామలింగేశ్వర స్వామి దేవాలయాన్ని మాస్టర్ ప్లాన్ ప్రకారం అభివృద్ధి చేస్తామని రాష్ట్ర దేవాదాయ, చేనేత, జౌళి శాఖల ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజా రామయ్యర్ తెలిపారు.సోమవారం ఆమె చెరువు గట్టు లో ఉన్న శ్రీ జడల రామలింగేశ్వర స్వామి దేవాలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ సెక్రటరీ ,ఎమ్మెల్యేకు ఆలయ అర్చకులు, అధికారులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు.అనంతరం ముఖ్యకార్య నిర్వహణ అధికారి కార్యాలయంలో దేవాలయ అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలపై రాష్ట్ర దేవదాయశాఖ కమిషనర్ ఎస్. వెంకట్రావు, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి,ఇతర సంబంధిత అధికారులతో కలిసి సమీక్ష నిర్వహించారు.ముందుగా రాష్ట్ర దేవాదాయశాఖ కమిషనర్ ఎస్.వెంకట్రావు దేవాలయానికి సంబంధించి 44 ఎకరాల స్థలం గుట్టపైన ఉండగా,కింద 90 ఎకరాల స్థలం ఉందని,ప్రస్తుతం దేవాలయ నిధులు 24 కోట్లు ఉన్నాయని, సంవత్సర ఆదాయం 14 నుండి 16 కోట్లు వస్తున్నదని, రెండు కిలోల 640 గ్రాముల బంగారు ,241 కిలోల వెండి ఉన్నట్టు వివరించారు.దేవాలయాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసేందుకు ఉన్న అవకాశాలను, ప్రస్తుతం ఉన్న అస్తవ్యస్త నిర్మాణాలు, భవిష్యత్తులో దేవాలయ, భక్తుల అవసరాలు, తదితర వాటిపై వివరించారు.ప్రిన్సిపల్ సెక్రెటరీ మాట్లాడుతూ చెరువుగట్టు శ్రీ జడల రామలింగేశ్వర స్వామి మహత్యం, దర్శనానికి ఇతర జిల్లాల నుండి ,ప్రత్యేకించి అమావాస్య రోజు లక్షల సంఖ్యలో వచ్చే ప్రజలు, ఆదాయం అన్ని తెలుసుకున్న తర్వాత రాబోయే 20, 30 సంవత్సరాలను దృష్టిలో ఉంచుకొని రామలింగేశ్వర స్వామి దేవాలయాన్ని ఏ విధంగా అభివృద్ధి చేస్తే బాగుంటుందనే విషయం పై సమీక్షించారు.ముఖ్యంగా ప్రస్తుతం చేపట్టిన అన్ని రకాల అస్తవ్యస్త నిర్మాణాలనుంటిని వెంటనే నిలిపివేయాలని,మాస్టర్ ప్లాన్ ప్రకారం నిర్మాణాలు చేపట్టాలని, సాధ్యమైనంత త్వరగా కుంభాభిషేకం జరిపించాలని, ఇందుకు స్థపతి తో పాటు, ఇంజనీరింగ్ అధికారులు దేవాలయ పరిసరాలన్నింటినీ పర్యటించి పనికొచ్చే నిర్మాణాలు కొనసాగించడం,పనికి రానివాటినన్నింటిని వెంటనే ఆపేయడం చేయాలన్నారు.భక్తుల వసతికి డార్మెటరీ నిర్మాణాన్ని చేపట్టాలని,గుట్టపైన కింద వాహనాలు ఆపేందుకు పార్కింగ్ అభివృద్ధి చేయాలని, ప్రణాళిక ప్రకారం స్థపతి సూచనలు,సలహాల మేరకు టాయిలెట్లు నిర్మించాలని, గిరిప్రదక్షిణకు ప్రణాళిక రూపొందించాలని, కళ్యాణ మండపం విస్తరించడానికి, అలాగే గుట్ట పైకి వెళ్ళడానికి, ముఖ్యంగా మూడు గుండ్ల వద్దకు వెళ్లేందుకు నడకదారి ప్రణాళిక రూపొందించాలని, శాస్త్రీయ పద్ధతిలో క్యూలైన్ల నిర్మాణం చేపట్టాలని, వాహన మండపం, గోశాల, ప్రస్తుతం ఉన్న నడకదారికి మరమ్మతు, సీసీ కెమెరాల పెంచడం, దేవాలయ భూమికి సంబంధించి భూ సేకరణ పూర్తి చేయడం, చెరువు, కోనేరు అభివృద్ధి కి అధ్యయనం చేసి ప్రణాళిక రూపొందించాలన్నారు.ఈ ఓ పోస్ట్ గ్రేడ్ పెంచడం, దేవాలయానికి ప్రతి సంవత్సరం వచ్చే ఆదాయాన్ని, ఖర్చులను దృష్టిలో ఉంచుకొని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ఇదివరకు మంజూరు చేసిన 12 కోట్ల రూపాయల పనులను ఆమె సమీక్షించారు.రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణలోని అన్ని దేవాలయాలకు పునర్వైభవం తీసుకొచ్చేందుకు కృషి చేస్తున్నదని, ఇందులో భాగంగా రాష్ట్రంలోని నాలుగైదు పెద్ద దేవాలయాలకు మాసూర్ ప్లాన్లు సైతం రూపొందించినట్లు తెలిపారు .అదే విధంగా జడల రామలింగేశ్వర స్వామి దేవాలయానికి మాస్టర్ ప్లాన్ ను రూపొందిస్తామని ,ఇకపై చేపట్టే అన్ని పనులు మాస్టర్ ప్లాన్ ప్రకారమే చేపట్టడం జరుగుతుందని తెలిపారు.నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం మాట్లాడుతూ చెరువుగట్టు శ్రీ జడల రామలింగేశ్వర స్వామి దేవాలయంపై ప్రజలు ఎంతో విశ్వాసంతో వస్తారని, ఇక్కడ సరైన వసతులు లేనందున ఇబ్బందులు పడుతున్నారని, పరిశుభ్రత లేదని, అస్తవ్యస్త నిర్మాణాలు ఉన్నాయని, అమావాస్య రోజు సుమారు 60000 మంది ఇక్కడ నిద్ర చేస్తారని, వారికి టాయిలెట్ సౌకర్యాలు ,గుట్టపై నుండి కిందికి దిగేందుకు ప్రత్యేక రహదారి, గిరిప్రదక్షిణ, కళ్యాణ మండపం విస్తరణ, క్యూ లైన్ ల ఆధునికీకరణ, కోనేరు ,చెరువు అభివృద్ధికి,3 గుండ్ల వద్దకు వెళ్లేందుకు నూతన సాంకేతిక తో దారి ఏర్పాటు, ప్రస్తుతం ఉన్న ఆదాయాన్ని సరైన విధంగా వినియోగించుకునే ఏర్పాటు ,వాహన మండపం, మెట్ల దారి విస్తరణ, కాటేజీల నిర్మాణం, తదితర వాటిపై సూచనలు చేశారు.జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ చెరువుగట్టుకు పునర్వైభవం తీసుకొచ్చేందుకు ఒక శాస్త్రియ పద్ధతిలో ముందుకు వెళ్లడం జరుగుతుందని, ఇటీవల ప్రభుత్వం జిల్లాకు చెరువుగట్టు సమీపంలో హరిత హోటల్ మంజూరు చేసిందని, అయితే స్థలానికి సంబంధించి ఎస్ సి సంక్షేమ శాఖ నుండి క్లీరెన్సు రావాల్సి ఉందని, అలాగే పార్కింగ్ అతి ముఖ్యమని, కళ్యాణ సమయంలో ఒకరిపై ఒకరు పడి తోసుకోకుండా ఒక శాశ్వత పరిష్కారం కనుగొనాలని, ఇందుకు జిల్లా యంత్రాంగం పూర్తి సహకారం అందిస్తుందని తెలిపారు.ధార్మిక పరిషత్ ప్రత్యేక సలహాదారు గోవింద హళ్లి మాట్లాడుతూ నల్గొండ వద్ద ఉన్న చెరువుగట్టు అతి పురాతమైన దేవాలయాలలో రెండవదని, ఒకటి చిత్తూరు జిల్లా గుడిమల్ల లో ఉందని, ఈ క్షేత్రం 108 వ పరశురామ క్షేత్రంగా నిలుస్తున్నదని,చెరువుగట్టు దేవాలయానికి పూర్వ వైభవం తీసుకొచ్చేందుకు కృషి చేయాల్సి ఉందని,యాదగిరిగుట్టలో నరసింహ స్వామి, చెరువుగట్టులో పరమేశ్వర స్వామి గుర్తుకొచ్చేలా అభివృద్ధి చేపట్టాలని, వచ్చే పరుశురామ జయంతి నాటికి దేవాలయంలో ఏదైనా విశేషమైన కార్యక్రమం చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపల్ సెక్రెటరీ ఎండోమెంట్ కమిషనర్, జిల్లా కలెక్టర్లు కళ్యాణ మండపం, కోనేరు, మెట్ల దారి, కాలభైరవ, ఆంజనేయస్వామి దేవాలయ దర్శనం పాటు, పరిసరాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో స్థపతి వల్లీనాయగం, ఆర్కిటెక్చర్ సూర్యనారాయణమూర్తి, నల్గొండ ఆర్డీవో వై. అశోక్ రెడ్డి, డిఎస్పి శివరాం రెడ్డి, దేవాదాయ శాఖ ఎస్ ఈ ఓంప్రకాష్, ఈఈ శ్రీనివాస శర్మ, ఆలయ ఈవో నవీన్, ఎమ్మార్వో వెంకటేశ్వరరావు, ఎంపీడీవో ఉమేష్, సిఐ కైట్యగూరి నాగరాజు, ఎస్సై క్రాంతి కుమార్, ఆర్ ఐ తరుణ్, పలువురు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆశాజ్యోతి ఫౌండేషన్ సేవలు అభినందనీయం



**అనంతగిరి, జూన్ 30( ప్రజా జ్యోతి):** జడ్పీహెచ్ఎస్ అనంతగిరి లో విద్యార్థులకు ఆశాజ్యోతి ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఎన్ఆర్ఐ వెలిగేటి కరుణాకర్, వంశీ సహకారంతో మరియు ఆశాజ్యోతి స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ నంద గోపాల్ సహకారంతో పాఠశాల విద్యార్థులకు సుమారు 50,000/- రూపాయల విలువైన బ్యాగ్స్, నోట్ బుక్స్ పంపిణీ చేయడం జరిగినది ఈ కార్యక్రమంలో జడ్పీహెచ్ఎస్ అనంతగిరి గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు ఎస్.కె. సలీమా, ముఖ్య అతిథిగా అనంతగిరి మండల విద్యాధికారి తల్లాడ శ్రీనివాసరావు, పాఠశాల ఉపాధ్యాయులు జి. సుకన్య గారు, గోపతి కనకారావు, బాలరాజు , ధరావత్ లక్ష్మా, నర్రా గోవింద రెడ్డి , నాగమణి , పిడి సైదులు, షేక్ వసీం, జానకి రాములు పాఠశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

## చిట్యాల ఎస్.ఐ గా బాధ్యతలు తీసుకున్న మామిడి రవికుమార్



**చిట్యాల జూన్ 30 (ప్రజా జ్యోతి)బీ**చిట్యాల మండల నూతన ఎస్సైగా మామిడి రవికుమార్ బాధ్యతలు స్వీకరించారు. నల్లగొండ జిల్లా కేంద్రం సిసిఎస్ నుండి చిట్యాలకు బదిలీపై వచ్చిన రవికుమార్ బాధ్యతల స్వీకరించి మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తానని అసాంఘిక కార్యకలాపాలు అక్రమ మద్యం, మాదకద్రవ్యాలు, జూదం వంటి వాటిపై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు. ప్రజలు ఏవైనా సమస్యలుంటే తనను నేరుగా సంప్రదించవచ్చని తెలిపారు. అసాంఘిక కార్యకలాపాల గూర్చి తెలిస్తే వెంటనే పోలీస్ స్టేషన్ కి సమాచారం అందజేయాలని వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు. ఈ సందర్భంగా సిబ్బంది నూతన ఎస్సై కి శుభాకాంక్షలు తెలిపారు. ఎస్ఐ ఎన్.ధర్మ ఎస్పీ కార్యాలయానికి బదిలీపై వెళ్లారు.

## తిర్మలాపురం గ్రామంలో పౌర హక్కుల దినోత్సవం



**చింతపల్లి జూన్ 30 (ప్రజాజ్యోతి)**కుల వివక్షత నిర్మూలనకి ప్రతి ఒక్కరు పాటుపడాలని రెవెన్యూ ఇన్స్పెక్టర్ (ఆర్.ఐ)సునీత తెలిపారు. చింతపల్లి మండలం తిర్మలాపురం గ్రామంలోని సోమవారం పౌర హక్కుల దినోత్సవ కార్యక్రమాన్ని నెలకొన్న సమస్యలు గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ చంద్రమౌళి, కానిస్టేబుల్ ప్రశాంత్, సిబ్బంది, దళిత సంఘాల నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు

# వై టి పి ఎస్ లోఉద్యోగాలు కల్పించాలంటూ వినతి చేసేందుకు బయలుదేరిన గ్రామస్తులు అడ్డుకున్న పోలీసులు





రోడ్డు పై రాస్తారోకో,

**దామరచర్ల, జూన్ 30,(ప్రజాజ్యోతి):** మండలంలోని యాదాద్రి ధర్మల్ పవర్ ప్రాజెక్టులో ఉద్యోగాలు కల్పించాలంటూ మిర్యాలగూడ సబ్ కలెక్టర్ కార్యాలయంలో వినతి చేసేందుకు బయలుదేరిన వీర్లపాలెం గ్రామస్తులను పోలీసులు అడ్డుకున్న సంఘటన సోమవారం మండలంలోని తాళ్లవీరప్పగూడెం గ్రామ శివారులో చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన టిఆర్ఎస్ నాయకుడు వినోద్ నాయక్, కొండ లక్ష్మణ్ గౌడ్, పాతులోతు శీను నాయక్ ల ఆధ్వర్యంలో మంగళవారం మిర్యాలగూడ లోని సబ్ కలెక్టర్ కార్యాలయం లో వినతి పత్రం అందజేయడానికి సుమారు 100 మందితో వాహనాలలో బయలుదేరగా సమాచారం తెలుసుకున్న వాడపల్లి ఎస్సై శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో తాళ్ల వీరప్ప గూడెం శివారులో వారిని అడ్డుకున్నారు. దీంతో ఆగ్రహించిన గ్రామస్తులు రోడ్డు పైన బైఠాయించి రాస్తారోకో నిర్వహించారు. దీంతో ఇరువైపులా ట్రాఫిక్ జామ్ అయ్యింది. అనంతరం ఉన్నతాధికారుల ఆదేశాలతో దామరచర్ల తహసిల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేయాలని ఆందోళనకారులతో ఎస్సై తెలపగా గ్రామస్తులు దామరచర్ల మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా వినోద్ లక్ష్మణ్ గౌడ్ లు మాట్లాడుతూ ప్లాంట్ ఏర్పాటు చేసే సమయంలో జరిగిన ప్రజాభిప్రాయ సేకరణ సందర్భంగా అప్పటి ఆర్డీవో కిషన్ రావు ప్రతి ఇంటికి ఉద్యోగం కల్పిస్తామని, ఉద్యోగానికి అవకాశం లేని కుటుంబానికి 5 లక్షల నష్టపరిహారం చెల్లిస్తామని హామీ ఇచ్చారని అన్నారు. ఇచ్చిన హామీ ప్రకారం వీర్లపాలెం గ్రామంలోని ప్రతి ఇంటికి ఉద్యోగం కల్పించాలంటూ డిమాండ్ చేశారు. ఈ విషయంలో స్థానిక ఎమ్మెల్యే బి ఎల్ ఆర్, ఎమ్మెల్సీ శంకర్ నాయక్ లు చొరవ తీసుకోవాలని కోరారు. అనంతరం డిప్యూటీ తహసిల్దార్ సైదులకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో భాను ప్రసాద్, మంగ్య, దత్తు, గంగరాజు, హాతిరామ్ తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి లబ్ధిదారునికి ఇందిరమ్మ ఇండ్లు ఇస్తాం





: ఎమ్మెల్యే వేముల

అసంపూర్తి నిర్మాణాలను పరిశీలించిన ఎమ్మెల్యే

**చిట్యాల జూన్30 (ప్రజా జ్యోతి )బీ** నిజమైన అర్హత కలిగిన లబ్ధిదారులను ఎంపిక చేసి ఇందిరమ్మ ఇండ్లను అందజేస్తామని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు.చిట్యాలలో అసంపూర్తిగా ఉన్న ఇందిరమ్మ ఇండ్లను ఎమ్మెల్యే పరిశీలించారు. అనంతరం మీడియా సమావేశంలో మాట్లాడుతూ గత పాలకుల నిర్లక్ష్యం వల్ల నిరుపేదల సొంతింటి కల నెరవేరలేదని అన్నారు. పైన పటారం లోనలొటారం అన్నట్టు నిర్మాణాలు చేపట్టి అసంపూర్తిగా వదిలేశారని అన్నారు. నేను మొదటిసారి ఎమ్మెల్యేగా గెలిచినప్పుడు 240 ఇండ్ల నిర్మాణాలకు శంకుస్థాపన చేస్తే అనంతరం నిర్మాణాలు చేపట్టకుండా ప్రజాధనాన్ని వృధా చేశారని విమర్శించారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,జిల్లా మంత్రులు వెంకట్ రెడ్డి,ఉత్తంకుమార్ రెడ్డి, ఎంపీ చామల ల సహకారంతో నకిరేకల్ నియోజకవర్గంలో అసంపూర్తి నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను పూర్తి చేయించేలా కృషి చేస్తున్నానని అన్నారు.ఇదే మండలంలో గుండ్రంపల్లిలో 56,నార్కట్పల్లి మండలంలోని బ్రాహ్మణ వెల్లంల 150, ఔరవాణి లో 100 ఇండ్ల అసంపూర్తి పనులను త్వరలో పూర్తిచేసి లబ్ధిదారులకు పంపిణీ చేస్తామని తెలిపారు.సొంత స్థలం ఉన్నవారికి వారి స్థలంలోనే ఇండ్లు కట్టుకునేలా నిధులు మంజూరు చేస్తాము.ఇండ్లు లేనివారు గతంలోనే దరఖాస్తులు పెట్టుకున్నారని అందులో నిజమైన అర్హులను ఎంపిక చేయాలని ఎలాంటి వైశాల్యాలు చూపకుండా ప్రక్రియ కొనసాగాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ పిడి రాజ్ కుమార్, పంచాయతీ రాజ్ ఈఈ గిరిధర్, నార్కట్పల్లి డిఈ మహేష్ కుమార్,ఎమ్మార్వో జి కృష్ణ నాయక్, ఎంపీడీవో ఎస్పీ జయలక్ష్మి, మున్సిపల్ కమిషనర్ దండు శ్రీనివాస్,పంచాయతీ రాజ్ ఏఈ సందీప్ రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి పోగల దేవదాస్,మాజీ ఏఎంసీ చైర్మన్ కాటం వెంకటేశం, మండల కాంగ్రెస్ అధ్యక్షులు గుడిపాటి లక్ష్మీనరసింహ, పట్టణ అధ్యక్షులు జడల చిన్న మల్లయ్య,కనకదుర్గ గుడి చైర్మన్ మారగొని ఆంజనేయులు గౌడ్,మాజీ సర్పంచ్ లు జంగం రవీందర్ గౌడ్, అంతటి వెంకటేశం,మాజీ ఎంపీటీసీ ఎద్దులపూరి కృష్ణ,వనం వెంకటేశ్వర్లు, అద్దెల లింగారెడ్డి,కోనేటి కృష్ణ, బెల్లి సత్తయ్య, పందిరి రమేష్,కోనేటి యాదగిరి,పల్లపు బుద్ధుడు ఏర్పుల పరమేష్,బట్టు ఐలేష్, సాగర్ల గోవర్ధన్, మల్లెబోయిన మల్లేష్, కుక్కల మోహన్, చెరుకుపల్లి శ్రీశైలం, ఏళ్ల చంద్రశేఖర్ యాదవ్,జగని బిక్షం రెడ్డి, ఇమ్రాన్,పాల శివ,నూతి సైదులు, జిట్ట బిక్షం,కోసనం అశోక్,దాసరి వెంకన్న,సల్ల రాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఉద్యోగికి పదవి విరమణ తప్పనిసరి

పదవి విరమణ పొందిన ఏడిఏ ఎల్లయ్య



**కోదాడ టౌన్ ,జూన్ 30 (ప్రజా జ్యోతి):** ప్రతి ఉద్యోగికి పదవీ విరమణ తప్పనిసరి అని ఏవో రజిని అన్నారు. సోమవారం పట్టణంలోని మండల వ్యవసాయ కార్యాలయంలో ఏడిఏ ఎల్లయ్య పదవి విరమణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఉద్యోగి పదవి విరమణ చేయక తప్పదు అన్నారు. అనంతరం ఏడి ఎల్లయ్య మాట్లాడుతూ ఎక్కువ పీరియడ్ కోదాడ లో నే పనిచేశానని అన్నారు. ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి, 6 మండలాల రైతుల సహకారంతో ఎలాంటి ఇబ్బందులు లేకుండా అందరినీ కలుపుకొని పని చేశాను అని తెలిపారు.నాకు అధికారులు అందరు సహకరించారు అన్నారు. అనంతరం ఏడి ఎల్లయ్యను అధికారులు, పీఏసీఎస్ చైర్మన్లు, కార్యాలయ సిబ్బంది శాలువాలు పూలదండల తోటి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్లు ఓరుగంటి శ్రీనివాస్ రెడ్డి, నలజాల శ్రీనివాసరావు, నంబూరి సూర్యం, సీనియర్ అసిస్టెంట్ శ్రీహరి, చిలుకూరు మండల ఏవో శ్రీధర్, జూనియర్ అసిస్టెంట్ లు వెంకటేశ్వర్లు, ప్రియాంక, పి జ్యోతి, జి సుజాత, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో అన్ని రకాల మందులు అందుబాటులో ఉంచాలి: జిట్టా సరోజ



**చిట్యాల జూన్ 30(ప్రజా జ్యోతి)బీ** చిట్యాల ప్రభుత్వ వైద్యశాలలో ప్రజల అన్ని రకాల వ్యాధుల ఔషధాలు అందుబాటులో ఉంచాలని ఐద్వా రాష్ట్ర కమిటీ సభ్యురాలు జిట్ట సరోజ డిమాండ్ చేశారు.చిట్యాల మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ వైద్యశాలలో నెలకొన్న సమస్యల పై ఐద్వా ఆధ్వర్యంలో చేపట్టిన సర్వేలో ఆమె పాల్గొని మాట్లాడారు. అనునిత్యం వాడవలసిన షుగర్,బి.పి, వంటి వ్యాధి గస్తులకు సరైన మందులు, ఇంజెక్షన్ లు అందుబాటులో లేవని ఆవేదన వ్యక్తం చేశారు.వైద్యం కోసం వచ్చిన ప్రజలను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఐద్వా మండల అధ్యక్షురాలు రుద్రవరం పార్వతమ్మ,కడకంచి అండాలు, యాదమ్మ ,బాలమణి, స్వాతి, డాక్టర్ లు వెంకటేష్, సత్య నరేష్, సంధ్య తదితరులు పాల్గొన్నారు.

# అక్షరాలు దిద్దాల్సిన చేతులతో...మొద్దులు మోయి స్తున్నారు...!

క్లీన్ అండ్ గ్రీన్ పేరిట విద్యార్థులతో పనులు చేయిస్తున్న 'ఆదర్శ' ప్రిన్సిపాల్

**మిర్యాలగూడ,జూన్ 30,(ప్రజాజ్యోతి):** విద్యార్థుల భవిష్యత్తు పాఠశాలలో వృద్ధి చెందుతుందని కొండంత ఆశతో పంపిన తల్లిదండ్రుల నమ్మకాన్ని వమ్ము చేస్తూ.... అక్షరాలు రాయాల్సిన చిన్నారి చేతులతో మొద్దులు మోపిస్తూ.. కూలీలుగా మారుస్తున్నఉపాధ్యాయుల తీరు మిర్యాలగూడ మండలం తుంగపాడు ఆదర్శ పాఠశాలలో సోమవారం వెలుగు చూసింది. 6, 9,10వ తరగతి విద్యార్థులతో హరితహారంలో నాటిన చెట్లు అడ్డొస్తున్నాయనే నెపంతో ఏపుగా పెరిగి, నీడనిస్తున్న పెద్ద చెట్లు కొమ్మలతో సహా విద్యార్థు లతో నరికించి వాటిని వారితో బలవంతంగా మోపించారనిసమాచారం. పాఠశాల అభివృద్ధి కొరకు ప్రభుత్వం ఇస్తున్న నిధులతో, కూలీల చేత చేపట్టవలసిన ఇలాంటి పనులను విద్యార్థులతో చేపించడం పట్ల పలువు రు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తమ పిల్లలు ప్రభుత్వం అందిస్తున్న వసతులను, సౌకర్యాలను వినియోగించుకుని విద్యావంతులవుతారనే లక్ష్యంతో ఆదర్శ పాఠశాల కు పంపుతున్న తల్లిదండ్రుల ఆశని వమ్ము చేస్తూ తమ పిల్లలుప్రమాద కరమైన ఈ పనులు చేయ డం తమకు ఎంతో బాధ కలిగిస్తుందన్నారు. ఆంగ్ల మాధ్యమంలో తరగతి గదిలో పాఠాలు నేర్చుకో వాల్సిన చిన్నారులు, పాఠశాల ఏకరూప దుస్తు ల్లో ఇలాంటి గొడ్డు చాకిరి చేయడం పట్ల పలు విమ ర్శలు వస్తున్నాయి. పాఠశా లలో సరైన పర్యవేక్షణ లేకపోవడంతోతరగతులకు డుమ్మా కొట్టించి చెట్లను నరికించి మొద్దులు మోపిం చడం పట్ల పలు విద్యార్థి సంఘాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ఈ అంశంపై



ప్రిన్సిపాల్ ను వివరణ కోరగా, క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమంలో భాగంగా పాఠశాలలో చెట్ల కొమ్మలను విద్యార్థులు తీసివేశారన్నారనడం గమనార్హం. కాగా ఈ విషయంపై సమాచారం అందుకున్న పలు విద్యార్థి సంఘాల నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. తుంగపాడు ఆదర్శ పాఠశా లలో విద్యార్థులతో చెట్ల కొమ్మలు, మొద్దులను మోయిస్తూ బాల కార్మికుల మాదిరిగా వారితో వెట్టి చాకిరిచేయిస్తున్న పాఠ శాల ప్రిన్సిపల్ పై తగు చర్యలు తీసుకోవాలని బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కార్యదర్శి పగిడి జీడయ్య యాదవ్, ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్షులు జగన్ లు డిమాండ్ చేశారు. సంబంధిత విద్యాశాఖ అధికారుల పర్యవేక్షణ కొరవడడంతో ఇలాంటి ఘటనలుజరుగుతున్నాయన్నారు. ఇలాంటివి పునరావృతం కాకుండా ఉన్నతాధికారులు చూడాలన్నారు.

# ఎరువుల, విత్తనాల దుకాణాలను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

దుకాణాలలో రిజిస్టర్లు, స్టాకును పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్

**ఆలేరు, జూన్ 30(ప్రజా జ్యోతి):** ఆలేరు పలు విత్తనాల ఎరువుల దుకాణాలను యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు సోమవారం సాయంత్రం ఆకస్మికంగా తనిఖీ చేశారు. కేంద్రంలోని శ్రీ లక్ష్మీ నరసింహ విత్తనాల, ఎరువుల దుకాణాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విత్తనాల స్టాక్ రిజిస్టర్లు, ప్యాకెట్లపై వివరాలను సమగ్రంగా పరిశీలించారు. రైతులకు నాణ్యమైన విత్తనాలను అందుబాటులో ఉంచాల్సిందిగా సూచించారు. విత్తనాలు తప్పనిసరిగా ప్రభుత్వం నిర్ణయించిన ధరకు మాత్రమే విక్రయించాలి, దానికంటే అధిక ధరలకు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైతులు విత్తనాలు కొనుగోలు చేసేటప్పుడు ప్యాకెట్‌పై ఉన్న సమాచారాన్ని పూర్తిగా పరిశీలించాలని, కొనుగోలు అనంతరం తప్పనిసరిగా బిల్లు, రశీదు తీసుకోవాలని సూచించారు. అలాగే విత్తనాల ప్యాకెట్లు, బిల్లులను పంటకాలం పూర్తయ్యేంతవరకూ భద్రంగా ఉంచుకోవాలని సూచించారు. యూరియా సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు లేవని, రైతులకు కావాల్సిన యూరియా తగినన్ని నిల్వలలో అందుబాటులో



ఉందని స్పష్టం చేశారు. ఎవరైనా కృత్రిమ కొరత సృష్టిస్తే తగిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ తనిఖీల్లో మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్, ఏఈవోలు శివకుమార్, శ్రీరాములు, సిద్ధార్థతో పాటు రైతులు మరియు విత్తనాల, ఎరువుల దుకాణాల నిర్వాహకులు పాల్గొన్నారు.

# ఆత్మవిశ్వాసానికి, రక్షణ కు కరాటే దోహదం చేస్తుంది



డీఎస్పీ కె.రాజశేఖర్ రాజు

**మిర్యాలగూడ, జూన్ 30,(ప్రజాజ్యోతి):** ఆత్మవిశ్వాసానికి, రక్షణ కు కరాటే ప్రతి ఒక్కరికి ఎంతగానోదోహదపడుతుందని మిర్యాలగూడ డి.ఎస్.పి కె.రాజశేఖర్ రాజు అన్నారు. జపాన్ కరాటే అసోసియేషన్ ఆధ్వర్యంలో సీనియర్ కరాటే మాస్టర్ బంటు రామారావు వద్ద కరాటే లో శిక్షణ పొందుతూ బెల్టు గ్రేడింగ్ టెస్టులో అర్హత సాధించిన విద్యార్థులకు సోమవారం పట్టణంలోని తన కార్యాలయంలో డిఎస్పి రాజశేఖర్ రాజు తన చేతుల మీదుగా బెల్టులు ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ కరాటే నేర్చుకోవాలన్నారు. నేటి సమాజంలో ముఖ్యంగా విద్యార్థినిలు ఆత్మ రక్షణ కొరకు కరాటే నేర్చుకోవా ల్సిన అవసరం ఉందన్నా రు. విద్యార్థులకు వారి తల్లిదండ్రులు చదువు తోపాటు కరాటే లోను శిక్షణ ఇప్పించాలన్నారు. సీనియర్ కరాటే మాస్టర్ బంటు రామారావు 30 సంవత్సరాలుగా పదివేల మందికి పైగా విద్యార్థులకు కరాటే లో శిక్షణ ఇవ్వడం అభినందనీయమన్నారు. అనంతరం బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్ లో అర్హత సాధించిన విద్యార్థులు జాల సైదులు, రాకేష్ రెడ్డి లకు బ్లాక్ బెల్ట్, నాగార్జున, హేమంతులకు బ్రౌన్ బెల్ట్ లు,పి.అభిరామ్ కు గ్రీన్ బెల్టు, ప్రశంసా పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారులు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

## మూడు దశాబ్దాల తర్వాత... ముచ్చటైన కలయిక...!

తడకమల్ల హైస్కూల్లో పూర్వ విద్యార్థుల సమ్మేళనం



**మిర్యాలగూడ రూరల్, జూన్ 30,(ప్రజాజ్యోతి):** మిర్యాలగూడ మండలంలోని తడకమళ్ళ హై స్కూల్లో ఆదివారం పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం నిర్వహించారు. 1992–93 విద్యా సంవత్సరంలో పదవ తరగతి చదివిన విద్యార్థులు 32 ఏళ్ల తర్వాత తిరిగి అదే పాఠశాలలో కలుసుకున్నారు. ఆనందోత్సాహాల మధ్య జరిగిన ఈ కార్యక్రమంలో చిన్ననాటి పాఠశాలలో జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. జీవనోపాధి వేటలో వివిధ ప్రాంతాల్లో స్థిరపడినప్పటికీ తామంతా తిరిగి కలుసుకోవాలన్న ఉత్సాహంతో మిర్యాలగూడ పట్టణంలో 25 వార్డు కాంగ్రెస్ ఇన్చార్జిగా ఉన్న గోదాల జానకిరామ్ రెడ్డి చొరవ తీసుకుని మరికొందరి మిత్రుల సహకారంతో పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ఆనాటి టెన్త్ క్లాస్ బ్యాచ్ అందరూ చేరుకొని తమ తమ కుటుంబాల నేపథ్యాన్ని, ఉద్యోగాలను తోటి మిత్రులతో పంచుకున్నారు. తమకు పాఠాలు నేర్పిన గురువులను సన్మానించారు. తాము చదువుకొన్న పాఠశాల అభివృద్ధి కోసం సహాయం చేసేందుకు నిర్ణయం తీసుకున్నారు. ముందుగా పాఠశాల విద్యార్థులందరికీ డిక్షనరీలు అందజేయాలని నిర్ణయించారు. అనంతరం ఆటపాటలతో తమ బాల్యాన్ని గుర్తు చేసుకుంటూ ఆహ్లాదంగా గడిపారు. ఈ కార్యక్రమంలో జానకి రామయ్య, అజయ్, భాస్కర్ రెడ్డి, సైదులు, రవి, రామకృష్ణ,వెంకన్న, నాగరాజు, నాగయ్య, రమణ, కవిత,సుమలత మంగమ్మ,హైమావతి తదితరులు పాల్గొన్నారు.

## 100 రోజుల ప్రణాళికలో భాగంగా మున్సిపాలిటీలో అవగాహన కార్యక్రమాలు, శుభ్రత చర్యలు

ప్రజలకు అవగాహన కల్పిస్తున్న మున్సిపల్ సిబ్బంది



**ఆలేరు, జూన్ 30(ప్రజా జ్యోతి):** మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ కమిషనర్ డైరెక్టర్ ఆదేశానుసారం, జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ సూచనల మేరకు 100 రోజుల ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఆలేరు మున్సిపాలిటీలో పలు అభివృద్ధి, శుభ్రత 9వ వార్డులో తడి మరియు పొడి చెత్తను వేరు చేయడం సంబంధించి ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది. అదేవిధంగా, కొత్తగా ఇంటి నంబర్లు కలిగిన ఇండ్లకు భువన్ సర్వే నిర్వహించారు. సీజనల్ వ్యాధుల నివారణపై ప్రజలకు అవగాహన పెంచే కార్యక్రమాలు నిర్వహించారు. 7వ వార్డులో మంతపురి రోడ్డులో గల హైస్కూల్ ప్రహరీ గోడ పక్కనున్న మురికి కాలువలో పేరుకుపోయిన పూడికను మున్సిపల్ సిబ్బంది వెలికి తీశారు. ఈ కార్యక్రమాల్లో మున్సిపల్ కమిషనర్, మేనేజర్, వార్డు ఆఫీసర్లు, ఆర్పీలు మరియు మున్సిపల్ పారిశు ధ్య కార్మికులు పాల్గొన్నారు.

# జులై 6న టి డబ్ల్యూ జె ఎఫ్ నియోజకవర్గ స్థాయి సమావేశం

**జిల్లా గౌరవ అధ్యక్షుడు ఖాజా హమీదొద్దీన్** మిర్యాలగూడ, జూన్ 30,(ప్రజాజ్యోతి): జులై 6 న మిర్యాలగూడ పట్టణం లో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ ( టి డబ్ల్యూ జె ఎఫ్) నియోజవర్గ స్థాయి సమావేశంనిర్వహించనున్నట్లు ఫెడరేషన్ జిల్లా గౌరవ అధ్యక్షుడు ఖాజా హమీదొద్దీన్ అన్నారు. సోమవారం స్థానికంగా ఆ ఫెడరేషన్ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూమిర్యాలగూడ నియోజవర్గం లోని మిర్యాలగూడ పట్టణం, మండలం, వేములపల్లి, మాడుగులపల్లి, దామర చర్ల, అడవిదేవులపల్లి మండలాలలో పనిచేస్తున్న జర్నలిస్టుల సమావేశం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ సమావేశంలో అర్హులైన జర్నలిస్టులందరికీ ఇండ్లు, ఇళ్ల స్థలాలు విషయంలో చర్చించనున్నట్లు తెలిపారు. అదేవిధంగా జర్నలిస్టుల కుటుంబాలకు ప్రైవేట్ ఆస్పత్రులలో ఫీజు రాయితీ, జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేటు విద్యాసంస్థలలో ఫీజు రాయితీలపై చర్చించి అమలు కోసం నిర్ణయం చేయనున్నట్లు తెలిపారు. నియోజకవర్గంలో ఆయా మండలాల్లో



పనిచేస్తున్న ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్, లోకల్ ఛానల్ మీడియా మిత్రులు అధిక సంఖ్యలో హాజరై జయప్రదంచేయాల ని కోరారు. ఈ సమావేశం లో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ సభ్యుడు వెంకన్న, నేషనల్ కౌన్సిల్ సభ్యుడు గుండా మహేష్, జిల్లా అధ్యక్షుడు ఎండి అయూబ్, నియోజక వర్గ అధ్యక్ష, కార్యదర్శులు మంద సైదులు, జయరాజు, నాయకులు రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగ విరమణ సన్మానోత్సవము

**బండా వెంకటేశ్వర రెడ్డి సేవలు మారువలేనివి**

**పంచాయతీరాజ్ శాఖ చీఫ్ ఇంజనీర్ తిరుపతయ్య**

**నల్గొండ జూన్ 30** (ప్రజా జ్యోతి) పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖలో బండా వెంకటేశ్వర రెడ్డి చేసిన సేవలు ఎనలేనివని పంచాయతీరాజ్ శాఖ చీఫ్ ఇంజనీర్ తిరుపతయ్య అన్నారు. సోమవారం పంచాయతీరాజ్ శాఖలో 41 సంవత్సరాలు సేవ చేసి డిప్యూటీ ఈ ఈ గా పదవి విరమణ పొందిన వెంకటేశ్వర రెడ్డి సన్మాన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ.. సుదీర్ఘ కాలంగా పంచాయతీరాజ్ శాఖలో ఎలాంటి మచ్చ లేకుండా ఎందరో మన్ననలు పొందిన వెంకటేశ్వర రెడ్డి సేవలు మరువలేనివని అన్నారు. అనంతరం వెంకటేశ్వర రెడ్డి విజిత దంపతులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఇ రామచంద్రారెడ్డి, జిల్లా పరిషత్ సీఈవో శ్రీనివాసరెడ్డి,రిటైర్డ్ ఎస్ ఇ దయాకర్ రెడ్డి, రిటైర్డ్ డిప్యూటీ ఇ ఇ తేరా భాస్కర్ రెడ్డి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు దీపక్ వినోద్ రఘుపతి గిరిధర్, మాజీ మున్సిపల్ చైర్మన్ దంపతులుబుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి, టిపిసిసి



వైస్ ప్రెసిడెంట్ గు మ్మల మోహన్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి మాజీ జెడ్పిటిసి వంగూరు లక్ష్మయ్య, జిల్లా పరిషత్ మినిస్ట్రీస్ ఉద్యోగుల సంఘం నాయకులు సత్యనారాయణ రెడ్డి, కొమ్ము రాంబాబు, సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర రెడ్డి దంపతులను ఘనంగా సన్మానించారు


# ఆదాయాన్నిచ్చే సులభతరమైన, వాణిజ్య పంట ఆయిల్ పామ్ ను సాగు చేయాలి

**జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**



**నల్గొండ జూన్ 30(ప్రజాజ్యోతి ప్రతినిధి):** వరి కి ప్రత్యామ్నాయంగా, అధిక దిగుబడి, ఆదాయాన్నిచ్చే సులభతరమైన, వాణిజ్య పంట ఆయిల్ పామ్ ను సాగు చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి రైతులకు పిలుపునిచ్చారు. సోమవారం ఆమె నల్గొండ జిల్లా, నల్గొండ మండలం, దండేపల్లి గ్రామానికి చెందిన రైతు సంకినపల్లి వెంకటరెడ్డి తన వ్యవసాయ క్షేత్రంలో 12.5 ఎకరాల విస్తీర్ణంలో మెగా ఆయిల్ పామ్ ప్లాంటేషన్ కార్యక్రమాన్ని చేపట్టగా, జిల్లా కలెక్టర్ ఈ కార్యక్రమంలో పాల్గొని మొదటి మొక్కను నాటారు. అనంతరం జిల్లా కలెక్టర్ సంవత్సరం నుండి నిర్విరామంగా 30 సంవత్సరాల వరకు సరాసరిన ఎకరానికి 10 నుండి 12 టన్నుల దిగుబడిని తీసుకోవచ్చని, అంతేకాక ఎకరానికి లక్ష ఇరవై వేల నుండి లక్ష యాభై వేల వరకు నికర ఆదాయాన్ని పొందవచ్చని తెలిపారు. అలాగే ఆయిల్ పామ్ పంటకు జంతువుల నుండి దొంగల నుండి ఎటువంటి బెడద ఉండదని, ఆయిల్ పామ్ వేసిన రైతు ప్రతి నెల ఆదాయాన్ని తీసుకొనే సౌకర్యం ఉంటుందని చెప్పారు. ఇతర పంటలలో ప్రకృతి వైపరీత్యాలు, చీడ పీడలు ఎక్కువ అని, అదే ఆయిల్ ఫామ్ లో చీడ, పీడల గొడవ ఉండదని, ఈ మొక్కలు ప్రకృతి వైపరీత్యాలను సైతం తట్టుకొని నిలబడగలుగుతాయని అన్నారు. ప్రభుత్వం నుండి ఆయిల్ ఫామ్ పంట సాగుకు 100 % రాయితీతో మొక్కలు సరఫరా చేయడమే కాకుండా, మొక్కకు నీరు అందించే డ్రిప్ పరికరాలను రాయితీ పై ఇవ్వడం జరుగుతుందని వెల్లడించారు. అంతేకాక మొదటి నాలుగు సంవత్సరాలకు మొక్కల యాజమాన్యానికి ఎకరానికి 4200 రూపాయల చొప్పున ప్రత్యక్ష నగదు బదిలీ ద్వారా రైతు ఖాతాలో జమ చేయడం జరుగుతుందని తెలిపారు. భూమి, నీటి వనరులు ఉన్న ప్రతీ రైతు సాంప్రదాయ వ్యవసాయ పంటల నుండి ఆయిల్ పామ్ మరియు ఉద్యాన పంటల వైపు రావాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ శాఖ అధికారి పిన్నపురెడ్డి అనంత రెడ్డి, పతంజలి ఫుడ్స్ జిల్లా జనరల్ మేనేజర్ యాదగిరి, ఉద్యాన అధికారులు, శ్వేత, రిషిత, నసీమా మరియు ఆయిల్ పామ్ కంపెనీ ప్రతినిధులు ప్రసాద్, మనోహర్, భారత్, డ్రిప్ కంపెనీ ప్రతినిధులు మరియు గ్రామ రైతు లు పాల్గొన్నారు.

## గుంతలు పడ్డ సీసీ రోడ్లు... మరమ్మతులు చేపట్టాలి



**భూదాన్ పోచంపల్లి, జూన్ 30 (ప్రజాజ్యోతి)** గుంతలు పడ్డ సీసీ రోడ్డుకు మరమ్మతులు చేపట్టి ప్రమాదాలకు గురికాకుండా ప్రజల ప్రాణాలను కాపాడాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం రోజున భూదాన్ పోచంపల్లి మండలంలోని పిల్లాయపల్లి గ్రామంలో అంకం ఎల్లయ్య ఇంటి నుండి గువ్వలేటి చౌరస్తా వరకు గుంతలు పడ్డ సీసీ రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలని సిపిఎం గ్రామ శాఖ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్యదర్శికి మెమోరాండం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా నర్సింహా మాట్లాడుతూ ఈ రోడ్డు వెంట అనేక మంది విద్యార్థులు స్కూలుకు పోయి వస్తారని రైతులు, వృత్తిదారులు నిత్యము వందలాదిమంది రాకపోకలను కొనసాగిస్తారని అన్నారు. ఈ రోడ్డు వెంబడి అధిక లోడుతో వందలాది లారీలు రాక పోకలవల్ల సీసీ రోడ్డు మొత్తం ధ్వంసమై కంకర తేలి గుంతలు పడి ప్రయాణికులు అనేక సందర్భంలో ప్రమాదాల గురవుతున్నారని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి గుంతలు పడ్డ సీసీ రోడ్డుకు మరమతులను తక్షణం చేపట్టి ప్రజల ప్రాణాలను కాపాడాలని నర్సింహా కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం డివిజన్ మాజీ కార్యదర్శి, మాజీ సర్పంచ్ గూడూరు అంజిరెడ్డి, సిపిఎం మండల కార్యదర్శి కోట రామచంద్రారెడ్డి , సిపిఎం మండల కార్యదర్శివర్గ సభ్యులు మంచాల మధు, గూడూరు బుచ్చిరెడ్డి, శాఖ కార్యదర్శి పత్తి బిక్షపతి, గ్రామ ప్రజలు కంజర్ల బిక్షపతి,కల్లేపల్లి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## లచ్చమ్మ గూడెం లో ఇండ్ల స్థలాలు పంపిణీ చేయాలి

**కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు జక్కలి ఐలయ్య యాదవ్**

**సంస్థాన్ నారాయణపురం,**



**జూన్ 30, (ప్రజాజ్యోతి) :** సంస్థాన్ నారాయణపురం మండలం లచ్చమ్మ గూడెం గ్రామంలో గతంలో ప్రభుత్వం కొనుగోలు చేసిపెట్టిన నాలుగు ఎకరాల 25 గంటల భూమిని ఇంటి నాయకుడు జక్కలి ఐలయ్య యాదవ్ తాసిల్దార్ ను కోరారు. సోమవారం మండల తహసిల్దార్ కార్యాలయంలో ఇళ్ల స్థలాల పంపిణీ కోసం అందజేశారు. ఈ సందర్భంగా ఐలయ్య యాదవ్ మాట్లాడుతూ గతంలో పేదల కోసం ప్రభుత్వం సర్వేనెంబర్ 66, 67, 68, 69 లలో 4.25 ఎకరాల పట్టా భూమిని ప్రైవేటు వ్యక్తి నుంచి ప్రభుత్వం కొనుగోలు చేసిందన్నారు. అట్టి భూమిని సర్వే చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నోముల మాధవరెడ్డి, జక్కలి విక్రమ్, పగిల్ల శేఖర్, వరికుప్పల యిద్దయ్య తదితరులు పాల్గొన్నారు.

# దోమల నివారణకు చర్యలు తీసుకోవాలి

**మున్సిపల్ కమిషనర్ సి.హెచ్. హనుమంత్ రెడ్డి**



**సూర్యాపేట టౌన్,జూన్ 30(ప్రజాజ్యోతి):**సూర్యాపేట పట్టణంలో వర్షాకాలం నేపథ్యంలో దోమల పెరుగుదలను అడ్డుకునేందుకు ప్రజలు ఇంటి వద్ద నుంచే శుభ్రత పాటించాలి అని మున్సిపల్ అధికారులు తెలిపారు.శిథిల భవనాలు,చెత్త వేరుదీసే విధానం, వీధి కుక్కల నియంత్రణపై కూడా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పట్టణంలో దోమల వృద్ధి అడ్డుకోవడమే లక్ష్యంగా ప్రజలు మరింత జాగ్రత్తగా వ్యవహరించాలని మున్సిపల్ అధికారులు సూచించారు.మున్సిపల్ కమిషనర్ సి.హెచ్. హనుమంత్ రెడ్డి ఆదేశాల మేరకు మున్సిపల్ డీ.ఈ సత్యారావు, సానిటరీ ఇన్స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్ లు 26 వ వార్డులో సోమవారం జరిగిన వంద రోజుల కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు.వారు మాట్లాడుతూ ఇంట్లోని కూలర్లు,వాడిన టైర్లు,చెట్ల తొట్టిళ్లు,నీరు నిలిచే ప్రాంతాల్లో మురికినీరు నిల్వ కాకుండా చూసుకోవాలని,పరిశుభ్రతను కాపాడితే దోమల వృద్ధిని నిరోధించవచ్చని వివరించారు. వర్షాకాలంలో శిధిలావస్థలో ఉన్న ఇళ్లలో నివాసం మానుకుని సురక్షిత ప్రాంతాలకు వెళ్ళాలని సూచించారు. తదితరంగా గృహ, వాణిజ్య, వ్యాపార యజమానులు తడి, పొడి, హానికర చెత్తను వేరు చేసి మున్సిపల్ వాహనాలకు అందజేయాలని సూచించారు.వీధుల్లో సంచరించే కుక్కలపట్ల జాగ్రత్తలు తీసుకోవాలని, పెంపుడు కుక్కలకు బెల్టులు,అవసరమైన టీకాలు వేయించాలి అన్నారు.మున్సిపల్ సరఫరా చేసే నీటి నాణ్యతను టెస్టింగ్ చేసినట్లు అధికారులు తెలిపారు.నిరుపేద మహిళలను స్వయం సహాయక సంఘాలుగా ఏర్పాటు చేసి, చిరు వ్యాపారులకు స్ట్రీట్ వెండర్ సంఘాలను ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదనలు తీసుకున్నట్లు వివరించారు. రానున్న వర్షాకాలం దృష్టిలో పెట్టుకుని శిధిలావస్థలో ఉన్న భవనాల యజమానులకు నోటీసులు జారీ చేయడంతో పాటు ట్రేడ్ లైసెన్స్ వసూలు చర్యలు కొనసాగిస్తున్నట్లు చెప్పారు.

# వైద్య రంగంలో సూర్యాపేట గణనీయమైన అభివృద్ధి సాధించింది

**సూర్యాపేట ఐఎంఏ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ పూర రామ్మూర్తి యాదవ్**



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి జూన్ 30(ప్రజాజ్యోతి):దేశంలో** వైద్యుల కృషి ఫలితంగానే స్మాల్ ఫాక్స్ పోలియో డయేరియా వంటి వ్యాధులు నిర్మూల చేయడం జరిగిందని,కరోనా సమయంలో దాదాపుగా 1500 మంది వైద్యులు దేశంలో మృత్యువాత పడినారని,యాభై లక్షల మంది ప్రజలు మరణించారని సూర్యాపేట ఐఎంఏ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ పూర రామ్మూర్తి యాదవ్ అన్నారు.జూలై 1వ తేదిన డాక్టర్ బిసి రాయ్ జన్మదినం సందర్భంగా జరుపుకునే జాతీయ డాక్టర్స్ డే సంధర్భంగా సోమవారం సాయంత్రం ఆయన నివాసంలో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ జాతీయ డాక్టర్ డే సందర్భంగా వైద్యులకు నర్సింగ్ సిబ్బందికి మెడికల్ కాలేజ్ స్టూడెంట్స్ కి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సూర్యాపేట నేడు వైద్యరంగంలో గణనీయమైన అభివృద్ధిని సాధించిందని అన్నారు.ఒకప్పుడు ఎక్స్ రె మాత్రమే ఉన్న సూర్యాపేట నేడు ఎంఆర్ఐ పరీక్షలు కూడా చేసే స్థాయికి ఎదిగిందని తెలిపారు.వైద్య రంగంలో ఘననీయమైన అభివృద్ధితో నేడు హైదరాబాదులో బైపాస్ సర్జరీ చేసే స్థాయికి వచ్చామని,రేపు చేరుకుంటామని అన్నారు.ఏ డాక్టర్ కూడ ప్రజల ప్రాణాలు తీయాలని అనుకోరని,కానీ కొన్ని అనుకోని పరిస్థితులలో పేషెంట్లు మృతి చెందడం జరుగుతుందని కాబట్టి పేషెంట్ల బంధువులు వైద్యులతో సహకరించాలని ఆయన పిలుపునిచ్చారు.నేడు సూర్యాపేటలో 200 మంది వైద్యులు వివిధ హాస్పిటల్ లో పనిచేస్తున్నారని అనేక ఆధునిక వైద్య పరీక్షలు అందుబాటులోకి వచ్చాయని ఆధునిక వైద్యం కూడా సూర్యాపేటలో అందుబాటులో వచ్చాయని అన్నారు.కార్డియాలజీ ఆర్థోపెడిక్,ఎండోస్కోపి మరియు ఇతర సేవలు సూర్యాపేటలో అందుబాటులోకి వచ్చాయని ఆయన అన్నారు.ప్రజలకు మరింత సేవలు అందించడానికి ఐఎంఏ నిరంతరం పనిచేస్తుందని ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ ఆనంద్ దాంగ్డె ప్రధాన కార్యదర్శి రమేష్ నాయక్ మరియు సంజీవ్ కుమార్ డాక్టర్లు పాల్గొన్నారు. సూర్యాపేట ఐఎంఏ ట్రస్ట్ అధ్యక్షులుగా డాక్టర్ రామ్మూర్తి యాదవ్ ఎన్నికైన సందర్భంగా పలువురు డాక్టర్లు అభినందనలు తెలిపారు.

# ప్రభుత్వ ఉద్యోగి కి బదిలీ సహజం. ఎమ్మార్వో



**నాగారం జూన్ 30 ప్రజా జ్యోతి.** ప్రభుత్వ ఉద్యోగికి బదిలీ సహజమని ఎంఆర్ఓ హరి కిషోర్ శర్మ అన్నారు. తాహసిల్దార్ కార్యాలయం లో ఆర్ ఐ గా విధులు నిర్వహించిన మహమ్మద్ అల్లావుద్దీన్ పదవి విరమణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 37 ఏళ్ల సర్వీసులో అనేకమందికి సేవలందించి మంచి పేరు సంపాదించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో శాలిగౌరారం తహసిల్దార్ జామీరోద్దిన్ డిప్యూటీ తాసిల్దార్ షాహిని బేగం సీనియర్ అసిస్టెంట్ షఫీ జూనియర్ అసిస్టెంట్లు మహేశ్వరి రేణుక ఆసిఫ్ సతీష్ భూభారతీ ఆపరేటర్ సంజీవరెడ్డి సిబ్బంది రామ నరసయ్య నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## జులై 9న జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి

**సిఐటియు జిల్లా కోశాధికారి కోనూరు నర్సిరెడ్డి**



**సంస్థాన్ నారాయణపురం, జూన్ 30, (ప్రజాజ్యోతి) :** జూలై 9న దేశవ్యాప్తంగా నిర్వహించే సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా కోశాధికారి దోనూరు నర్సిరెడ్డి అన్నారు. సోమవారం సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో నిర్వహించిన అంగన్వాడీ టీచర్లు హెల్పర్ల యూనియన్ సమావేశంలో నర్సిరెడ్డి మాట్లాడారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం దేశ సంపదను కార్మిక శక్తిని కార్పోరేట్ సంస్థలకు దాసోహం చేస్తున్నారని విమర్శించారు. కార్మికులు పోరాడి సాధించుకున్న 44 సంక్షేమ చట్టాలను బిజెపి ప్రభుత్వం రద్దు చేసిందన్నారు. ఎనిమిది గంటల పని విధానానికి బదులు పది గంటల పని విధానాన్ని అమలులోకి తెచ్చింది అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలన్నింటిని అంబానీ ఆధానీలకు కారు చౌకగా అమ్మేస్తున్నారని విమర్శించారు. దేశ సంపదను విదేశాలకు కార్పొరేట్ వ్యక్తులకు చేస్తున్నదని ఆరోపించారు. దేశ సంపదను సమైక్యతను కాపాడుకోవాల్సిన బాధ్యత కార్మిక వర్గంపై ఉందన్నారు. ఈ సమావేశంలో అంగన్వాడీ టీచర్లు వనజ, మాధవి, రాణమ్మ, శశికళ ,సత్తమ్మ, సరోజ, సురూప, అరుణ, అంజమ్మ, శేషమ్మ ,వసంత తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణిలో 123 ధరఖాస్తులు

**ప్రజావాణి అర్జీలను యాధృచికంగా అధికారుల కమిటీ ద్వారా రీ వెరిఫికేషన్**




**జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్** సూర్యాపేట కలెక్టరేట్, జూన్ 30(ప్రజాజ్యోతి) :సోమవారం కలెక్టరేట్ కార్యాలయం లోని సమావేశ మందిరం లో జరిగిన ప్రజావాణి కార్యక్రమం లో జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు తో కలిసి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ పాల్గొని ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు.ప్రజావాణిలో పరిష్కరించిన ధరఖాస్తులు మరల జిల్లా అదనపు కలెక్టర్ ఆధ్వర్యంలో అధికార్లతో కలిసి ఏర్పాటైనా ధరఖాస్తులు యాదృచ్ఛికంగా కొన్ని ధరఖాస్తులు మరల పరిశీలించి దరఖాస్తులను పరిష్కరించటంలో నాణ్యత పాటిస్తున్నారా లేదా అని పరిశీలిసస్తామని అర్జీలు పరిష్కరించటంలో ఏమైనా తప్పులు దొర్లితే చర్యలు తీసుకుంటామని ఆదేశించారు.ప్రజావాణి దరఖాస్తులలో భూ సమస్యల పై 62,ఎంపిడిఓ లకి 26,మున్సిపల్ కమిషనర్లకి 5,డి పి ఓ 4,డి ఐ ఓ 4 ఇతర శాఖలకు సంబందించినవి 22 మొత్తం 123 మొత్తం ధరఖాస్తులు వచ్చాయని వాటిని పరిష్కరించేందుకు సంబందిత అధికారులకి పంపించటం జరుగుతుందని తెలిపారు.ఈ సమావేశంలో డి ఆర్ డి ఎ పిడి వివి అప్పారావు,డి పి ఓ యాదగిరి,వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి,డి ఈ ఓ అశోక్,సి పి ఓ కిషన్,సంక్షేమ అధికారులు దయానంద రాణి,శంకర్,శ్రీనివాస నాయక్,జగదీశ్వర్ రెడ్డి,అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మోతె ఎస్బిఐ బ్యాంక్ లో ఘరానా మోసం

**అమాయకుల బంగారాన్ని తార్మార్ చేసిన ఎస్బిఐ సిబ్బంది.....**

**ఇదేమిటని ప్రశ్నిస్తే బాధి బాధితుడిని బుకాయింపు.....**




**మోతె జూన్ 30 ( ప్రజాజ్యోతి ):**మండల కేంద్రంలోని ఎస్బిఐ బ్యాంక్ బ్రాంచ్ లో సోమవారం జరిగిన ఘటన లో బాధితులు తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రానికి చెందిన జిల్లపెల్లి పరుశురాములు తన భార్యకు ఉన్నటువంటి సుమారు రెండు తులాల బంగారం 2023 మార్చి నెలలో అప్పటి బ్యాంకు మేనేజర్ రమేష్ నాయక్ ఉన్నా టైం లో గోల్డ్ లోను కు అనుమతించి తూకం వేసి గోల్డ్ ను సరి చూసుకొని సుమారు 18 గ్రాములు ఉన్నట్లు నిర్ధారణ చేసుకొని సుమారు 65 వేల రూపాయలు లోను ఇచ్చినట్లు చెప్పాడు. సంవత్సరం గడిసిన తర్వాత లోన్ రెనివల్ చేసి రెండవ సారి రెనివల్ చేయడం జరిగిందని ప్రస్తుత బ్యాంకు మేనేజర్ రమేష్ కుమార్ ఈ లోను డబ్బు మొత్తం చెల్లించాలని చెప్పడం తో అసలు వడ్డీ మొత్తం డబ్బులు కట్టించుకొని నకిలీ బంగారం నాకు ఇస్తున్నారని తెలుసుకొని బాధితుడు ఆవేదన తో బోరుమంటు విలపించాడు వెంటనే అక్కడ ఉన్నా స్థానికులు బ్యాంకు వద్దకు రాగానే వారికి విషయాన్ని శూన్యం గా వివరించి నేను ఇచ్చిన బంగారాన్ని నాకు ఇవ్వాలని నకిలీ బంగారాన్ని ఇస్తే ఊరుకునేది లేదని ఆవేదన వ్యక్తం చేస్తూ బ్యాంకు అధికారులను డిమాండ్ చేశాడు. బ్యాంకు మేనేజర్ వివరణ : బ్యాంకులో ఉన్న స్థానికులు ఎస్బిఐ మేనేజర్ ని నిలదీయగా నాకు కొంత సమయం ఇస్తే గతంలో ఉన్న మేనేజర్ తో పాటు మాపై అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తానని చెప్పాడు

# హౌసింగ్ పీ డీ ధర్మారెడ్డి పదవి విరమణ కార్యక్రమం

**అర్హులకు ఇందిరమ్మ ఇండ్లు అందించేందుకు హౌసింగ్ పీడీ కృషి**

**ప్రభుత్వ ఉద్యోగులకు పదవి విరమణ సాధారణం**

**జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**




**సూర్యాపేట కలెక్టరేట్,జూన్ 30(ప్రజాజ్యోతి):**సూర్యాపేట జిల్లాలో అర్హులకు ఇందిరమ్మ ఇండ్లు అందించేందుకు హౌసింగ్ పీడీ ధర్మారెడ్డి ఎంతగానో కృషి చేశారని జిల్లా కలెక్టర్ తేజస్ నందులాల్ పవర్ తెలిపారు.సోమవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో హౌసింగ్ పీడీ ధర్మారెడ్డి పదవి విరమణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ సూచనలు అనుసరిస్తూ ప్రజల నుండి స్వీకరించిన ఇందిరమ్మ ఇండ్ల అర్జీలను హౌసింగ్ ఏఈలు ద్వారా క్షేత్రస్థాయిలో పరిశీలించేందుకు ఏఈలకు ముందుగా శిక్షణ ఇచ్చి తదుపరి క్షేత్రస్థాయి పరిశీలించేందుకు పిడి ఎంతగానో కృషి చేశారని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం మొదలుపెట్టినప్పటి నుండి ప్రతి రోజు నా మొదటి ఫోన్ కాల్ అలాగే చివరి ఫోన్ కాల్ హౌసింగ్ పీడీకే చేసి ప్రతిరోజు వివరాలు తెలుసుకునేదని తెలిపారు.1983 నుండి 2025 వరకు 42 సంవత్సరాల పాటు హౌసింగ్ శాఖ లో వివిధ పనిచేస్తూ ఉన్నత స్థాయికి చేరుకున్నారని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగి ప్రజలకు సంతృప్తిగా సేవ చేసేందుకు కుటుంబ సభ్యుల సహకారం ఎంతగానో ఉంటుందని కొనియాడారు. పదవి విరమణ ప్రతి ప్రభుత్వ ఉద్యోగులకు సర్వసాధారణమని వచ్చే రోజుల్లో ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో, కుటుంబ సభ్యులతో గడుపుతూ ఉన్న స్థాయికి చేరుకోవాలని ప్రజలకి ఏమైనా అవసరం ఉంటే సహాయ సహకారాలు అందించాలని కలెక్టర్ ఈ సందర్భంగా సూచించారు. తదుపరి హౌజింగ్ పి డి ని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిటిడిఓ శంకర్ హౌసింగ్ డీఈ జబ్బార్ హౌసింగ్ ఏఈ లు అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నూతన దంత వైద్యశాల ప్రారంభోత్సవం

**నూతన టెక్నాలజీతో దంత వైద్యశాల ఏర్పాటు చేయడం అభినందినియం**

**కార్పొరేషన్ చైర్మన్ కలవ సుజాత గుప్తా**



**నల్గొండ జూన్ 30 ( ప్రజా జ్యోతి)** నూతన టెక్నాలజీతో అద్విక్ దంత వైద్యశాల జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేయడం చాలా అభినందనీయమని ఆర్యవైశ్య రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ కలవ సుజాత గుప్త అన్నారు. దంత వైద్యులు డాక్టర్ యామ అజయ్ కుమార్, డాక్టర్ యామ వైష్ణవి ల తో కలిసిజిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ విగ్రహం సమీపంలో ఏర్పాటు చేసిన నూతన వైద్యశాలను సోమవారం ఆమె ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఉమ్మడి జిల్లాలో కొత్త టెక్నాలజీతో డెంటల్ హాస్పిటల్ సూర్యాపేట, యాదాద్రి భువనగిరి జిల్లాల ప్రజలు దూర ప్రాంతాలకు వెళ్లకుండా నల్గొండ పట్టణానికి వచ్చి దంతా చికిత్సలు చేయించుకోవాలని అన్నారు.హాస్పిటల్ ను అల్లాదకరమైన వాతావరణంలో ఏర్పాటు చేయడం హర్షణీయమని అన్నారు. మూడు రోజుల్లోనే పిక్కుడు దంతాలను అమర్చి టెక్నాలజీ అద్విక్ డెంటల్ క్లినిక్ లో ఉందన్నారు.అనంతరం ఆమెను హాస్పిటల్ యాజమాన్యం ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ యమా కవిత దయాకర్, మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు దుబ్బ రూపా, యమా మురళి,కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకురాలు సూరెడ్డి సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

## మాసాన్ పల్లి పాల సంఘం చైర్మన్ గా ముత్తమ్మ



**గుండాల , జూన్ 30(ప్రజా జ్యోతి )** గుండాలమండలంలోని మాసాన్ పల్లి పాల సంఘం చైర్మన్ గా గోపాల్దాస్ ముత్తమ్మ రెండవసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. డైరెక్టర్లుగా యేలిపెద్ది విజయ,చిర్ర లక్ష్మీ ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా చైర్మన్ ముత్తమ్మ మాట్లాడుతూ పాల ఉత్పత్తిదారుల సహకార సంఘం అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని తెలిపారు.

## జర్నలిస్ట్ స్వేచ్ఛ వొటర్కర్ నివాళులు



**చిట్యాల జూన్ 30(ప్రజా జ్యోతి)**బీ జర్నలిస్ట్ స్వేచ్ఛ వొటర్కర్ ఆకస్మిక మరణం బాధాకరం.ఆమె ఆత్మకి శాంతి కలగాలని కోరుతూ టీయూడబ్ల్యు జే (హెచ్143) చిట్యాల మండల కమిటీ ఆధ్వర్యంలో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి కొవ్వొత్తులతో నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యు జిల్లా ఉపాధ్యక్షులు బుస్స శ్రీనివాస్, టీయూడబ్ల్యు జిల్లా కార్యదర్శి మూడ వేణు, టీయూడబ్ల్యు చిట్యాల మండల అధ్యక్షులు కారంపూరి మధు,కోశాధికారి చెన్నోజు చంద్రశేఖర్,ఉపాధ్యక్షులు బొడిగే విజయ్,టీయూడబ్ల్యు నియోజకవర్గ కార్యదర్శి గుండ్లపల్లి వెంకన్న, సాంస్కృతిక కార్యదర్శి మూడ వెంకటాద్రి, కార్యవర్గ సభ్యులు రేగొండ వేణు మాధవ్,జిట్ట నరేష్, కొమ్మిదాల మహేందర్ రెడ్డి, దేశపుని సాయికుమార్ లు పాల్గొన్నారు.

## వానాకాలంలో చిరుధాన్యాల సాగులో మెలకువలపై శిక్షణ కార్యక్రమం.

**-మండల వ్యవసాయ అధికారి బుంగరాజు.**



**మునగాల జూన్ 30 (ప్రజా జ్యోతి):-** నేడు మునగాల మండలంలోని ఆకుపాముల, రేపాల, మండల కేంద్రంలోని రైతు వేదికలలో వానాకాలంలో చిరుధాన్యాలు పండించే రైతులకు సాగులో మెలకువల పై వ్యవసాయ శాస్త్రవేత్తలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు మండల వ్యవసాయ అధికారి బుంగరాజు తెలిపారు. ఆసక్తి గల పైన తెలిపిన మూడు రైతువేదికలలో హాజరుకావాలని కోరారు.

# రావుల వెంకటేశ్వర్లు సేవలు మరువలేనివి.

-మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్రావు.

**మునగాల జూన్ 30(ప్రజా జ్యోతి):-**మండల పరిషత్ కార్యాలయానికిరావుల వెంకటేశ్వర్లు చేసిన సేవలు మరువలేనివని మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్రావు అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఆవరణలో 39 సంవత్సరాలు సేవలందించి పదవి విరమణ పొందిన రావుల వెంకటేశ్వర్లు బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు, స్థానికులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్ మాట్లాడుతూ. పంచాయతీరాజ్ డిపార్ట్మెంట్ నందు ఆఫీస్ సబ్ ఆర్డినేట్ గా విశిష్ట సేవలు అందించారు. 39 సంవత్సరాలు ఒకే దగ్గర అమూల్యమైన పనులు నిర్వర్తిస్తూ జిల్లా ఉత్తమ అవార్డును పొందినట్లు పేర్కొన్నారు. సహ ఉద్యోగుల పట్ల క్రమశిక్షణ కలిగి ఉండి అమూల్యమైన పాత్రలు పోషించినట్లు వారు తెలుపుతూ ఎంపీడీవో ఆఫీస్ ను తన ఇల్లు గా భావించి రాత్రి పది గంటల వరకు కూడా పనిచేసిన రోజులు ఉన్నట్లు గుర్తు చేశారు. అష్టైశ్వర్యాలు కలిగి ఉండి అతని సేవలు సమాజసేవలో రాణించాలని పలువురు కోరారు. ఈ కార్యక్రమంలో మండల తాసిల్దార్ రామకృష్ణారెడ్డి , ఏపీవో శైలజ, ఎంపీఓ నరేష్, కాంగ్రెస్



పార్టీ మండల అధ్యక్షులు కొప్పుల జైపాల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నల్లపాటి శ్రీనివాస్,సుంకర అజయ్ కుమార్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కాసర్ల కోటేశ్వరావు, మాజీ ఎంపీపీ ఎలక బిందు నరేందర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ రజిత జానకి రెడ్డి,కాసర్ల శ్రీనివాస్, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు తొగర్ రమేష్ , మునగాల మాజీ సర్పంచ్ చింతకాయల ఉపేందర్ , మాజీ సొసైటీ చైర్మన్ చందా చంద్రయ్య, కుటుంబ సభ్యులు బంధుమిత్రులు. తదితరులు పాల్గొన్నారు.

# బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

చిన్న పిల్లలతో ఎవరైనా వెట్టిచాకిరి గురి చేస్తే వారిపై క్రిమినల్ కేసులు నమోదు

బాల కార్మికులు కనిపిస్తే 1098, డయల్ 100కు సమాచారం అందించండి

అడిషనల్ ఎస్పి జి.రమేష్


**నల్గొండ జూన్ 30 ( ప్రజా జ్యోతి)** నిరాదరణకు గురైన, తప్పిపోయిన, వెట్టి చాకిరికి గురౌవుతున్న బాలబాలికలను గుర్తించి వారిని సంరక్షించడం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతి సంవత్సరం జనవరిలో ఆపరేషన్ స్మైల్, అదేవిధంగా జులైలో ఆపరేషన్ ముష్కాన్ కార్యక్రమాలను నిర్వహిస్తున్నాము అని అడిషనల్ ఎస్పీ అన్నారు. జిల్లా పోలీసు కార్యాలయంలో వివిధ ప్రభుత్వ శాఖల అధికారులతో జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ సూచనలతో ఏర్పాటు చేసిన ఆపరేషన్ ముస్కాన్- సమావేశ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ మాట్లాడుతూ.. జూలై 1 నుండి 31 వరకు నెల రోజుల పాటు పోలీస్ అధికారులు, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ, లేబర్ డిపార్ట్మెంట్, ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్, చైల్డ్ ప్రొటెక్షన్ డిపార్ట్మెంట్, హెల్త్ డిపార్ట్మెంట్ వివిధ డిపార్ట్మెంట్ అధికారుల సమన్వయంతో జిల్లా వ్యాప్తంగా మూడు సబ్ డివిజన్ పరిధిలో మూడు టీమ్ లుగా ఏర్పాటు చేసి ఈ యొక్క ఆపరేషన్ నిర్వహించడం జరుగుతుందని అన్నారు. 18 సంవత్సరాల లోపు తప్పిపోయిన/ వదిలివేయబడిన, వివిధ రకాల బాల కార్మికులు కిరాణం షాప్ లలో, మెకానిక్ షాపులలో, హొటళ్లలో, వివిధ కంపనిలలో పనిచేస్తూ మరియు రోడ్డుపై భిక్షాటన చేస్తున్న పిల్లలు బాలకార్మికులుగా ఉన్నట్లయితే అలాంటి వారిని గుర్తించి




తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇచ్చి వారికి అప్పగించడం, లేదా స్టేట్ హోమ్ కు పంపించడం జరుగుతుందని అన్నారు. ఎవరైనా బాలల యొక్క స్వేచ్ఛకు, వికాసానికి భంగం కలిగించిన, వెట్టి చాకిరీ చేయించినా అలాంటి వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్పీ హెచ్చరించారు. పరిశ్రమలు, బ్రిక్స్ తయారీ, హొటల్స్, లాడ్జ్, మినరల్ వాటర్ సప్లై, దుకాణాలు, ధాబాలు ఇలా ఎక్కడైనా పిల్లలు వెట్టి చాకిరీకి గురైతే సంభందిత యాజమాన్యాలపై కేసులు నమోదు తప్పవు అని హెచ్చరించారు. నిరాదరణకు గురైన, తప్పిపోయిన పిల్లలు ఉన్న, వెట్టి చాకిరీకి గురవుతున్న పిల్లలు ఉన్న 1098 గాని, డయల్ 100కి గాని వారికి సమాచారం ఇవ్వాలి అని బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి అని కోరినారు.ఈ కార్యక్రమంలో చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ఛైర్మన్ కృష్ణయ్య, డిస్ట్రిక్ట్ వెల్ఫేర్ ఆఫీసర్ అరుణ,అసిస్టెంట్ లేబర్ ఆపిసర్ కృష్ణవేణి, ఏ.హెచ్.టి.యు ఎస్.ఐ రంగా రెడ్డి,ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్, చైల్డ్ ప్రొటెక్షన్ డిపార్ట్మెంట్, హెల్త్ డిపార్ట్మెంట్ వివిధ డిపార్ట్మెంట్ అధికారులు పాల్గొన్నారు.


# మానవత్వాన్ని చాటుకున్న ఏరుకొండ రాము

**మల్లేపల్లి, జూన్ 30,(ప్రజాజ్యోతి):** కొండమల్లేపల్లి మండల కేంద్రంలో సోమవారం ఉదయం ఆర్టీసీ బస్టాండ్ లో వృద్ధురాలి కాలిపై ప్రైవేట్ ఆర్టీసీ బస్సు వెళ్ళింది. దీంతో తీవ్ర రక్తస్రావమై ఆ వృద్ధురాలు బోరున విలపిస్తూ ఆర్తనాదాలు చేసింది. కొందరు 108 వాహనానికి ఫోన్ చేశారు.సమాచారం అందుకున్న వేరుకొండ



రాము సంఘటన స్థలానికి వెళ్లి ప్రైవేట్ అంబులెన్స్ లో సాధారణ వృద్ధురాలని దేవరకొండ ప్రభుత్వాసుపత్రికి తరలించాడు రక్తపు మడుగులో ఉన్న అతి వృద్ధురాలని అంబులెన్స్ లో ఎక్కించేందుకు ఎవరుకు ముందు రాఘవ రాకపోవడంతో అక్కడే ఉన్న నేలపట్ల.వెంకటేష్ అనే యువకుడు సహాయం చేశారు దీంతో గాయపడిన మహిళను అంబులెన్స్ ఎక్కించి దేవరకొండ తరలించడం జరిగింది ఈ సందర్భంగా పలువురు అభినందించారు

## నాగారం నూతన సిఐగా నాగేశ్వరరావు



**నాగారం జూన్ 30 ప్రజా జ్యోతి.** నాగారం సర్కిల్ ఇన్స్పెక్టర్ గా డి నాగేశ్వరరావు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన గతంలో హైదరాబాద్ ఐజి కార్యాలయంలో పనిచేసే బదిలీపై నాగారం వచ్చారు. ఇక్కడ పనిచేసిన రఘువీర్ రెడ్డిని హైదరాబాద్ ఐజి కార్యాలయానికి బదిలీ చేశారు. ఈ సందర్భంగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సిఐ మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తానని అన్నారు.

## ప్రభుత్వ ఉద్యోగి కి పదవి విరమణ సహజం

మున్సిపల్ కమీషనర్ సి.ఎచ్. హనుమంత రెడ్డి



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి జూన్ 30(ప్రజాజ్యోతి):**ప్రతి ప్రభుత్వ ఉద్యోగి కి పదవి విరమణ సహజమని ఉద్యోగితనుచేసిన సేవలు ప్రజలకు గుర్తు వున్నప్పుడే తను చేసిన సేవకు గుర్తింపు వుంటున్నది అని మున్సిపల్ కమీషనర్ సి.ఎచ్.హనుమంత రెడ్డి అన్నారు.సోమవారం నాడు మున్సిపల్ కార్యాలయంలో బిల్ కలెక్టర్ యెస్.కె.జానీమియా పదవి విరమణ వీడ్కోలు సన్మాన కార్యక్రమమును ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ డి.ఇ. సత్యారావు, సానిటరీ ఇన్స్పెక్టర్ సారగండ్ల. శ్రీనివాస్, ఆర్వో కళ్యాణి, ఆర్.ఐ లు జాన్పటి నాగయ్య, ఏశబోయిన శ్రీను,యం.డి.గౌసుద్దీన్,ఎస్.ఎస్.ఆర్.ప్రసాద్, ఇండ్ల మనోజ్ కుమార్, యం.డీ.అజీముద్దీన్, బిల్ కలెక్టర్లు, మున్సిపల్ సిబ్బంది గోపారపు రాజు తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల పాఠశాలను పరిశీలించిన డిప్యూటీ డిఎంహెచ్వో.




**మునగాల జూన్ 30 ప్రజా జ్యోతి):-** మునగాల మండలం ఆకుపాముల గ్రామంలో గల మహాత్మ జ్యోతిరావు పూలే వెనుకబడిన తరగతుల పాఠశాలను కోదాడ డిప్యూటీ డిఎంహెచ్వో జయ మనోహరి పరిశీలించారు. వసతి గృహ గదులలో దోమల నివారణ మందును చల్లించారు. ఆమె విద్యార్థులతో మాట్లాడుతూ ప్రతి విద్యార్థి వ్యక్తిగత పరిశుభ్రత పరిసరాల పరిశుభ్రత దోమలు పుట్టకుండా కొట్టకుండా చేయవలసిన జాగ్రత్తల గురించి అదే విధంగా చేతులు ఏ విధంగా శుభ్రం చేసుకోవాలి అనే విధానంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మునగాల వైద్యాధికారి రవీందర్, హెల్త్ అసిస్టెంట్ సురేష్, ఆశా కార్యకర్తలు, మరియు పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# పాల సంఘం ఎన్నికలను బహిష్కరించిన రైతులు.

అర్హులకు ఓటు హక్కు కల్పించాలని పాల సంఘం ముందు నిరసన తెలిపిన రైతులు.



**రామన్నపేట జూన్ 30( ప్రజా జ్యోతి.)** రామన్నపేట మండలంలోని సిరిపురం ప్రాథమిక పాల ఉత్పత్తిదారుల పరస్పర సహకార సంఘం ఎన్నికలను రైతులు బహిష్కరించారు.సిరిపురం గ్రామంలోని ప్రాథమిక పాల ఉత్పత్తిదారుల పరస్పర సహకార సంఘం భవనంలో ఎన్నికల అధికారిగా కందిమల్ల జోగారెడ్డి ఆధ్వర్యంలో ఎన్నికల ఏర్పాట్లు చేశారు. మొత్తం 63 ఓట్లు ఉండగా దీనిలో గత పాలకవర్గం అనర్హులైన పాలు పోయని రైతుల పేర్లు నమోదు చేసి ఓటు హక్కు కల్పించారని , రోజు పాలు పోసే అర్హుల రైతుల పేర్లు నమోదు చేయకుండా వారికి ఓటు హక్కు కల్పించలేదని ఆరోపిస్తూ ముక్తకంఠంతో రైతులు ఎవరు ఓటింగ్లో పాల్గొనలేదు. అర్హులకు ఓటు హక్కును కల్పించకుండా గత పాలకవర్గం తమ ఇష్టానుసారంగా అనర్హుల పేర్లను నమోదు చేసి వారికి ఓటు హక్కును కల్పించిందని పలువురు రైతులు ఆరోపించారు. వెంటనే అర్హులైన రైతుల పేర్లను నమోదు చేసి ఓటు హక్కు కల్పించాలని తర్వాతే ఎన్నికలు నిర్వహించాలని రైతులు డిమాండ్ చేశారు. తమ ఇష్టానుసారంగా అనర్హుల ఓట్లను నమోదు చేసి అధికారులను మభ్యపెట్టి ఎన్నికలను నిర్వహించేందుకు ప్రయత్నం చేస్తున్నారని రైతులు ఆరోపించారు. అర్హులైన రైతులకు ఓటు హక్కు కల్పించాలని ముక్తకంఠంతో రైతులు ఎవరు ఓటు హక్కును వినియోగించు కోకుండా సంఘం ముందు తమకు న్యాయం చేయాలని రైతులు నిరసన వ్యక్తం చేశారు. పాల సంఘం లో జరుగుతున్న అక్రమాలను అరికట్టాలని నినదించారు. ఓటు హక్కును ఎవరు వినియోగించుకోకపోవడంతో పాలకవర్గ కమిటీని రద్దు చేయడం జరుగుతుందని ఈ విషయాన్ని పై అధికారుల దృష్టికి తీసుకెళ్తానని అధికారి కందిమల్ల జోగారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నా .

# చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి

– డిగ్రీ కళాశాలలో లీగల్ సర్వీసెస్ అధ్వర్యంలో అవగాహన సదస్సు




**రామన్నపేట, జూన్ 30 (ప్రజా జ్యోతి)** విద్యార్థి దశ నుంచే చెడు వ్యసనాలకు, అలవాట్లకు దూరంగా ఉండాలనీ అన్నారు. మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా సోమవారం నాడు రామన్నపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ ఎండీ.రహమత్ ఖాన్ అధ్యక్షతన జరిగిన అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అతిథులుగా రామన్నపేట బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎంఏ.మజీద్, ప్యానల్ అడ్వకేట్ మామిడి వెంకట్ రెడ్డి, సీనియర్ అడ్వకేట్ దంతూరి సత్తయ్య, లా అండ్ ఆర్డర్ సబ్ ఇన్స్పెక్టర్ పి.మల్లయ్య, ఎక్సైజ్ ఎస్ఐ శివ కృష్ణ లు హాజరయ్యారు. అనంతరం వారు మాట్లాడుతూ చెడు వ్యసనాలకు అలవాటు పడి ఆరోగ్యం పాడు చేసుకోవద్దని, ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యత కలిగి ఉండాలని అన్నారు. ఇప్పుడు ఉన్న సమాజం మార్పు రావాలంటే ప్రతి ఒక్కరూ తమ వంతుగా వారు మారి పక్క వారిని మార్చే విధంగా ఉండాలని తెలిపారు. చెడు అలవాట్ల వల్ల కుటుంబాలు రోడ్డుపాలు చేయవద్దని, తల్లిదండ్రులు పెట్టుకున్న నమ్మకాన్ని, విశ్వాసాన్ని నిలబెట్టుకునే ఉన్నత స్థాయికి ఎదగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో లీగల్ సర్వీసెస్ టీమ్ సభ్యులు బత్తుల గణేష్, కానుగంటి శ్రీశైలం, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ వేంకటేశ్వర రావు, అకాడమిక్ కో ఆర్డినేటర్ జెసి.బాబు, ఎన్ సిసి కో ఆర్డినేటర్ డాక్టర్ రాచమల్ల శ్రీను, అధ్యాపకులు డాక్టర్ వెంకన్న గౌడ్, డాక్టర్ కృష్ణ కౌండిన్య, డాక్టర్ కృష్ణ, డాక్టర్ లక్ష్మి నీలిమ, డాక్టర్ సునీత, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఎం.అనిత, డాక్టర్ రత్నమావిల్య, డాక్టర్ బ్రహ్మం, ఎక్సైజ్, సివిల్ పోలీస్ సిబ్బంది, ఎన్ సిసి విద్యార్థులు, విద్యార్థిని విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# వేములూరు ప్రాజెక్టు పై ఎన్ఎటిఎల్ పవర్ ప్లాంట్ లో పడి యువకుడు మృతి



**మఠంపల్లి జూన్ 30 ప్రజా జ్యోతి** మఠంపల్లి మండలం యాతవాకిళ్ళ గ్రామంలోని వేములూరు ప్రాజెక్టుపై ఎన్ఎటిఎల్ పవర్ ప్లాంట్ ను నిర్మించారు.దీనిని గత కొంతకాలంగా ఎలాంటి సేఫ్టీ లేకుండా దూర ప్రాంతపు వారిని తీసుకొచ్చి పని చేపిచ్చే క్రమంలో సుమారు మధ్యాహ్నం రెండు గంటల ప్రాంతంలో కొత్తగా ఉద్యోగంలోకి వచ్చిన షేక్ ఉస్మాన్ వయసు 30 సంవత్సరాలు టర్బైన్లకు నీటిని వదిలే ట్లను లేపాలని ప్లాంటుకు సంబంధించిన వారు చెప్పగా ఎలాంటి సేఫ్టీ లేకుండా నీటిలోకి దిగి కనిపించకుండా పోయాడు.గమనించిన ప్లాంట్ వారు సమాచారాన్ని పోలీసు వారికి మరియు అంబులెన్స్ వారికి అందించారు.సంఘటన స్థలాన్ని చేరుకున్న పోలీసు వారు మృతదేహాన్ని వెలికి తీసే చర్యలను చేపడుతున్నారు.యువకుడు నేరేడుచర్ల మండలం పీరుసాబ్ గూడానికి చెందిన యువకుడిగా గుర్తించారు.సుమారు నాలుగు గంటల సమయం గడుస్తున్న మృతదేహం దొరకలేదు సేఫ్టీ లేని కారణంగానే ఉస్మాన్ చనిపోయాడని ఆరోపిస్తున్నారు.

## వృద్ధాప్య పింఛన్ తీసుకుంటూ మరణించిన వారి భార్యలకే నూతన పింఛన్



:కాసాల

**చందూరు జూన్ 30(ప్రజా జ్యోతి)** గత మూడు సంవత్సరాలుగా ఆసరా పింఛన్లు మంజూరుకు నోచుకోవడం లేదని, కేవలం వృద్ధాప్య పింఛన్ తీసుకుంటూ మరణించిన వారి భార్యలకు మాత్రమే ప్రభుత్వం నూతన వితంతు పింఛను మంజూరు చేస్తోందని మిగతా వారిని పక్కన పెడుతోందని సమాచార హక్కు చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు కాసాల వెంకట్ రెడ్డి అన్నారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఎందరో ముప్పై సంవత్సరాల లోపు యువతులు మూడేళ్లుగా వితంతు పింఛన్ మంజూరు కోసం ఎదురుచూస్తున్నారని పెండింగ్ పెట్టకుండా ప్రభుత్వం అర్హులైన పేదలకు ఆసరా పింఛన్లు మంజూరు చేసి ఆదుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## ఎమ్మెల్యే నిధులచే వీధిలైట్లు ఏర్పాటు



**చందూరు జూన్ 30(ప్రజా జ్యోతి)** మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి నిధులనుండి చందూరు మండలం గుండ్రపల్లి గ్రామానికి 28 వీధిలైట్లను సోమవారం చందూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ భూతరాజు ఆంజనేయులు ఆధ్వర్యంలో, అందజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు, ఇందిరమ్మ గృహ కమిటీ సభ్యులు కురుపాటి గణేష్, ఇందిరమ్మ గృహ కమిటి సభ్యులు కాసాల పాండురంగారెడ్డి, ఇందిరమ్మ గృహ కమిటీ సభ్యులు భూతరాజు యాదయ్య,ఇందిరమ్మ గృహ కమిటీ సభ్యులు తీగల చంద్రశేఖర్,ఇందిరమ్మ గృహ కమిటీ సభ్యులు వందనపు నరేందర్, తీగల కృష్ణయ్య గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు. ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఎమ్మెల్యే చొరవతో వీధి దీపాల ఏర్పాటు



**చందూరు జూన్ 30(ప్రజా జ్యోతి)** చందూరు మండలం ఇడికూడ గ్రామంలో వీధి దీపాలు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని గ్రామానికి చెందిన కొందరు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి దృష్టి కి తీసుకుపోయారు. స్పందించిన ఎమ్మెల్యే గ్రామానికి 28 ఎల్ ఇడి లైట్లను మంజూరు చేశారు.దీంతో గ్రామస్తులు ఎమ్మెల్యే కు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మహ్మద్ ఘని, కదారి లక్ష్మయ్య, పంతంగి యాదగిరి, నాంపల్లి పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబానికి చేయూత

**14700 రూపాయలు అందజేసిన బాబు జగ్జీవన్ రామ్ యువజన సంఘం సభ్యులు**

**రామన్నపేట జూన్ 30 ( ప్రజా జ్యోతి)** మండలంలోని నీర్నెముల గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి బాబు జగ్జీవన్ రామ్ యువజన సంఘం సభ్యులు అండగా నిలిచారు.గ్రామానికి చెందిన నోముల రవి వర్మ (యాదయ్య ) ఇటీవల మృతి చెందారు.వారి కుటుంబానికి చేయూత గా 14700 రూపాయలు వారి భార్య కు బాబు జగ్జీవన్ రామ్ యువజన సంఘం సభ్యులు అందజేశారు.ఈ కార్యక్రమంలో బాబు జగ్జీవన్ రామ్ యువజన సంఘం అధ్యక్షులు నోముల స్వామి ప్రధాన కార్యదర్శి ముత్యాల శివకుమార్, ఉపాధ్యక్షులు చిప్పలపల్లి స్వామి, నోముల శ్రీరాములు, ముత్యాల సాయిలు, చిప్పలపల్లి లక్ష్మయ్య, నోముల లింగయ్య,నోముల రామలింగయ్య, నోముల సుదర్శన్,నోముల లక్ష్మణ్, చిప్పలపల్లి రవీందర్, నోముల మురళి, చిప్పలపల్లి



రాములు,నోముల నరేష్, నోముల యాదగిరి బాబు జగ్జీవన్ రామ్ యువజన సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# తిరుమలనాద స్వామి ఆలయాన్ని అభివృద్ధి చేస్తాం

**- ఎమ్మెల్యే**

**చిట్యాల జూన్ 30 (ప్రజా జ్యోతి)** చిట్యాల మండలం పెద్ద కాపర్తి గ్రామంలో శ్రీ భూ సమేత తిరుమల నాద స్వామి దేవస్థానాన్ని మరింత అభివృద్ధి చేస్తానని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు.ఈ సందర్భంగా ధార్మిక పరిషత్ సలహాదారులు గోవింద హళ్లి,ఆర్కిటెక్చర్ సూర్యనారాయణమూర్తి లతో కలిసి ఆలయాన్ని సందర్శించి మాట్లాడారు. నిర్మాణానికి సంబంధించిన విషయాలు రహదారులు గ్రీనరీ విషయాల మీద చర్చ జరిపి నిర్మాణానికి అయ్యే ఖర్చు అంచనా ప్రకారం త్వరలో పనులు ప్రారంభిస్తామని తెలియజేశారు. అంతకుముందు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ కాట వెంకటేశం, చల్ల ప్రసాద్, మండల పార్టీ అధ్యక్షులు లక్ష్మీ నరసింహ, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు జడల చిన్న మల్లయ్య, సింగిల్ విండో



చైర్మన్ ఏనుగు రఘుమా రెడ్డి, నాయకులు అంతటి వెంకటేశం, మర్రి జలంధర్ రెడ్డి, తేలుసూరి సైదులు అద్దెనలింగారెడ్డి సత్తిరెడ్డి ఆవుల సుందర్ ఏర్పుల నరసింహ, కురు యాదయ్య సాగర్ల నాగరాజు గుజ్జురి యాదగిరి జిల్లా నరసింహ గోలి గణేష్ దేశ బోయిన మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## అకాల వర్షానికి పూరి గుడిసె నేలమట్టం....

**పూరి గుడిసె లో ఏండ్ల తరబడి నివాసం .....**

**ప్రభుత్వాలు మారిన బ్రతుకులు మార్చే నాధుడే కరువాయే....**



**మోతె జూన్ 30 ( ప్రజా జ్యోతి ):** ప్రభుత్వాలు మారిన బ్రతుకులు మార్చే నాధుడే కరువాయే అని బాధితురాలు మొర పెట్టుకున్న ఘటన మోతె మండల పరిధిలోని నేరేడువాయి గ్రామానికి చెందిన దారమళ్ళ మంగమ్మ - రాములు తెలిపిన వివరాల ప్రకారం ఎన్నో ఏళ్ల తరబడి పూరి గుడిసెలో నివాసం ఉంటూ జీవనం కొనసాగిస్తున్నారు. ఆదివారం సాయంత్రం ఇటీవల కురిసిన వర్షాలనికి పూరిగురిసే గుడిసె నీలమట్ట కావడంతో తీవ్ర ఇబ్బందుల పడుతున్నారని వాపోతు తెలిపారు .ఎలాంటి ఆస్తులు లవని రెక్కల కష్టం తో జీవనం సగిపోతుందని, రెక్కాడితే గాని డొక్కాడని పరిస్థితి అని చెప్పారు ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి ఇందిర మైండ్లో మంజూరు చేయాలని ఆ బాధ్యత కుటుంబం సంబంధిత అధికారులను వేడుకుంటున్నారు.

## కర్నాటి రాంనరసింహా రెడ్డి కి నివాళు లర్పించిన

**: మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి**




**చిట్యాల జూన్ 30 (ప్రజా జ్యోతి):** చిట్యాల మండలం వనిపాకల గ్రామానికి చెందిన కర్నాటి రాం నరసింహ రెడ్డి కొద్దిరోజుల క్రితం ఆకస్మికంగా మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న మాజీ విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి నరసింహ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులు బిఆర్ ఎస్ పార్టీ నాయకులు కర్నాటి ఉప్పల్ రెడ్డి, చెన్నారెడ్డి లను పరామర్శించారు. మాజీ మంత్రి వెంట జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ రేగట్టే మల్లికార్జున్ రెడ్డి, బిఆర్ ఎస్ నాయకులు నల్లపాటి ప్రసన్న కుమార్,పట్టణ బిఆర్ ఎస్ అధ్యక్షులు పొన్నం లక్ష్మయ్య గౌడ్, మాజీ ఎంపీటీసీ మేడి యాదయ్య, నాయకులు మేడి ఉపేందర్,రవీందర్ రావు,మాద సత్యనారాయణ, రేముడాల లింగస్వామి, మస్కు మధుసూదన్ తదితరులున్నారు.

## గ్రంథాలయ అధికారినిగా లలితా దేవి పదవి విరమణ.



**మునగాల జూన్ 30 ప్రజా జ్యోతి):-**మునగాల మండల కేంద్రంలోని గ్రంథాలయంలో గ్రేడ్ 3 గ్రంథాలయ అధికారినిగా విధులు నిర్వహిస్తున్న ఉత్తమ గ్రంథాలయ అవార్డు గ్రహీత దేవబత్తిని లలితా దేవి సోమవారం పదవి విరమణ చేశారు. ఆమెను సూర్యాపేట జిల్లా గ్రంథాలయంలో మునగాల మండల కోదాడ నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు పందిరి నాగిరెడ్డి ఎమ్మెస్ విద్యాసంస్థల సీఈవో ఎస్ఎస్ రాములు శాలువాతో సన్మానించి బొకే అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు మెదరమెట్ల వెంకటేశ్వరరావు, నర్రా శేకిరెడ్డి, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

## పౌర హక్కులపై అవగాహన కార్యక్రమం.



**మునగాల జూన్ 30 (ప్రజా జ్యోతి):-**మునగాల మండలం ముకుందాపురం గ్రామంలోని హరిజనవాడ కాలనీలో గ్రామస్తులకు పౌర హక్కుల పై మండల అధికారులు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో మండల తాసిల్దార్ రామకృష్ణారెడ్డి ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్, ఎస్సీ కార్పొరేషన్ మండల ప్రత్యేక అధికారి నాగేందర్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ రామారావు, ఏపీఓ శైలజ మరియు గ్రామ కార్యదర్శి, తదితరులు పాల్గొన్నారు.

## పేద కుటుంబానికి ఆర్థిక సహాయం

**8600 రూపాయలు అందజేత గల్లీ బాయ్స్ యూత్**



**రామన్నపేట జూన్ 30 (ప్రజా జ్యోతి)** రామన్నపేట మండలం నీర్నెముల గల్లీ బాయ్స్ యూత్ సభ్యులు నిరుపేద మృతుని కుటుంబానికి ఆర్థిక సహకారం అందించి తమ మానవత్వాన్ని చాటుకున్నారు. వివరాల్లోకి వెళ్తే.. మండలంలోని నీర్నెముల గ్రామంలో ఆటో డ్రైవర్ గా పనిచేసిన నోముల రవి వర్మ ( యాదయ్య) గత కొద్ది రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందాడు. సోమవారం గల్లీ బాయ్స్ యూత్ సభ్యులు బాధిత కుటుంబాన్ని పరామర్శించి 8600/- రూపాయలు ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో నోముల గణేష్, నోముల కళ్యాణ్, నోముల నవీన్ , చిప్పలపల్లి మధు, నోముల సాయి, నోముల అరుణ్, నోముల బన్నీ, ముత్యాల గణేష్, చిప్పలపల్లి రాజు, నోముల నిఖిల్, ముత్యాల చరణ్, నోముల అజయ్, జోగు ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు